
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 19, ఏప్రిల్ 2025 16 పేజీలు





16వ పేజీలో...

## తులం బంగారం ఇప్పట్లో లేనట్టేనేమో .... !

- ఉద్యోగుల జీతాలకు కూడా ఇబ్బందిగానే వున్నది ..
- కల్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎంఎల్ఏ కునంనేని





# ఇదేం ఇంజనీరింగ్.. టెక్నాలజీ

## ఎస్‌బిసి పరీక్షకు ముందరే కాంక్రీట్ నిర్మాణమా

- సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ పొరబడిందా
- వీళ్ళే ఇప్పుడు ప్రస్తుత విచారణాధికారులు
- "నిట్" నిపుణుల పరిశీలనా ఫలితాలెక్కడ
- సర్కార్ తొందరపాటే అనర్థాన్ని తెచ్చిపెట్టిందా
- అధికారులెందుకు కంగారుపడ్డారు
- హెచ్‌డిఏ నివేదికే నిండా ముంచిందట
- పాసెజ్ పిల్లర్ విధ్వంసంతో ఆందోళనకర అనుమానాలు



2వ పేజీలో...

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్ఠాత్మక "సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్" నిర్మాణాల విషయంలో నాటి ప్రభుత్వ పెద్దలు.., ఇందులోని ఇంజనీర్లకు ఊపిరిసలపకుండా చేయడం వల్లనే అనర్థం వచ్చిపడుతున్నదనే ఆందోళనకర అంశం బయటపడుతున్నది. 4 ప్యాకేజ్‌లోని డ్రెయిన్ క్రాస్ పిల్లరొకటి నిట్టనిలువునా కుప్పకూలిన నేపథ్యంలో ఈ మహత్తర కార్యంలో పాలుపంచుకున్న అనేకమంది నిపుణులు దీనిమీదే మధనపడుతున్నట్లు తెలుస్తున్నది. పేరు వెల్లడించేందుకు ఇష్టపడని ఓ సీనియర్ ప్రభాతవార్త వద్ద మనసువిప్పి మాట్లాడారు. ఓపక్క అప్పటి ముఖ్యమంత్రి-మంత్రులు-ప్రత్యేకాధికారి స్మితాసబర్వాల్-కలెక్టర్లు ఇలా ప్రతీ కీలక విభాగం., ఈ నిర్మాణంలో పాలుపంచుకున్న చాలామంది ఇంజనీర్లను పరుగులు పెట్టించినట్లు వెల్లడవుతున్నది. తొందరగా పూర్తయిపోవాలని, ఆగమేఘాలమీద అన్ని పనులూ నిముషాల వ్యవధిలో చేతికందాలని,



2 లో..

# సీఎంఆర్ఎఫ్ బిల్లుల జారీలో.. అవకతవకలు

- రాష్ట్రంలో 28 ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్లు రద్దు
- సిఐడి దర్యాప్తు
- బ్లాక్‌లిస్టులో ఉన్న ఆస్పత్రులకు నోటిసులు జారీ
- ఖమ్మంలో 10ఆస్పత్రులకు చేరిన నోటిసులు
- వైద్యాధికారుల తీరుపై పలు అనుమానాలు

ఖమ్మం, ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు సిఎంఆర్ఎఫ్ బిల్లుల జారీలో అనేక అవకతవకలకు పాల్పడి సిఎంఆర్ఎఫ్ నిధులను కాజేసుందుకు ప్రయత్నించిన 28 ఆస్పత్రుల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలి వెల్ఫేర్ తెలంగాణ డిపార్ట్‌మెంట్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సిఎం సహాయ నిధి సొమ్మును అక్రమ మార్గంలో కాజేసుందుకు దొంగ బిల్లులు జారీ చేసినట్లు సిఐడి చేపట్టిన దర్యాప్తులో వెల్లడయ్యాయి. 2022లో పలు ఆస్పత్రులను బ్లాక్‌లిస్టులో ఉంచారు. సుదీర్ఘ దర్యాప్తు అనంతరం రాష్ట్రంలోని 28 ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తున్నట్లు ఆయా జిల్లాల డియంఅండ్‌హెచ్‌వోలకు ఆదేశాలు జారీ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని డిపిహెచ్‌అండ్‌ఎఫ్‌డబ్ల్యూ జారీ చేసింది. దీంతో ఆయా జిల్లాల్లోని డియంఅండ్‌హెచ్‌వోలు ఆస్పత్రులకు



16వ పేజీలో...

# ఛత్తీస్‌గఢ్‌లో.. భారీ ఎన్‌కౌంటర్

- తప్పించుకున్న పలువురు మావోయిస్టులు
- ఆరు లక్షల రూపాయల నగదు ఆయుధాలు సామాగ్రి స్వాధీనం
- సుకుమా జిల్లాలో 22 మంది మావోయిస్టులు లొంగుబాటు
- వీరిపై రూ.40లక్షల రివార్డు

చర్ల : ఏప్రెల్ 18, ( ప్రభాతవార్త )



9వ పేజీలో...

# మున్నేరు రక్షణగోడ భూసేకరణలో ఇక్కట్లు!

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

- భూ సేకరణ చట్ట నిబంధనలు పాటించటం లేదంటున్న బాధితులు
- 50 శాతం



## ఇదేమి ఇంజనీరింగ్ టెక్నాలజీ

**(మొదటి పేజీ తరువాయి..)**

తీవ్ర వత్తిడి తెచ్చి ఎక్కడా నిద్రపోనివ్వలేదట. దీనికితోడు అడుగడుగునా రివ్యూ మీటింగ్‌లంటూ ప్రాణం తోడేయడంతో నాణ్యతపై తీవ్ర ప్రభావం పడిందంటూ కొందరు లోలోపల మదన పడిపోతున్నారని సమాచారం. ఇంతపెద్ద స్ట్రక్చర్ పదికాలాల పాటు ప్రజలకు సేవలందించాల్సిన మెగా ప్రాజెక్ట్ పూర్తికావాలంటే., ఈనాడు ఎంత అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నా., ఓ క్రమ పద్ధతిలో ఓ నిర్ణీత కాలవ్యవధిలో నిర్మాణాలు జరగాలనే మాట చెప్పడానికి మనం ఇంజనీర్లం కానక్కరలేదు. నిరక్షరాస్యుల్ని అడిగినా వాళ్ళూ ఇదే అంటారు. గరిష్ఠంగా రూ.13వేల కోట్ల పైచిలుకు ప్రజాధనంతో నిలబెట్టాల్సిన మహా కట్టడాన్ని ఇంత అనాలోచితంగా ఎలా ముందుకు తీసుకువెళ్ళారో., నిజంగా చెప్పుకోవడానికే సిగ్గనిపిస్తున్నది. పాసెజ్ పిల్లర్ ఛిద్రమైన క్రమంలో ఇలాటి లోతైన విషయాలెన్నో బయటికి వస్తున్నాయి. ప్రభుత్వం కంగారు పెట్టేయడంతో మరో గత్యంతరం లేక ఇంజనీర్లే ఈవిధమైన దగాకోర్ కట్టడాలు పూర్తిచేసి సమాజాన్ని నిలువునా ముంచారా అనే ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి. మన సాంకేతిక పరిజ్ఞానం చంద్రమండలంపై కాలుపెట్టే దాకా చేరినా., ఈ లిఫ్ట్ లో చోటుచేసుకున్న పనికిమాలిన నిర్ణయాలు తలవంచుకునేలా చేస్తున్నాయి. దీనిపై లోతుగా విశ్లేషిద్దాం.

**"ఎస్‌బిసి" పరీక్షకు ముందే కాంక్రీట్ పనులు చేపట్టారా ?**

ఏదేని కాంక్రీట్ స్ట్రక్చర్ పిల్లర్ పునాదులు వేసేప్పుడు "సాయిల్ బేరింగ్ కెపాసిటి (ఎస్‌బిసి" పరీక్ష చేయాల్సి ఉంటుంది. నదులు-కాలువల మీద నిర్మాణాలప్పుడు మరింత జాగ్రత్త అవసరం. అలాంటిది మట్టి పరీక్ష చేయకుండానే పిల్లర్లు నిలబెట్టేశారనే ధృవపడని రహస్యం ఒకటి బయటపడింది. కన్‌స్ట్రక్షన్ పూర్తయాక వరంగల్ ఎన్ఐటి (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) నిపుణులు వీటిని పరిశీలించిన సదర్భంలో విషయం తెలిసిందనేది ఓ వార్త. ఇక్కడే ఇంజనీర్ల పొరబాట్లు సమర్ధించుకోడానికున్నా వీల్లేకుండా ఉన్నాయి. ఎందుకంటే పిల్లర్ కిందిభాగంలోని మట్టి నమూనా టెస్ట్‌లో "హెచ్‌డిఆర్" అంటే "హార్డ్ డిసిన్టిగ్రేటెడ్ రాక్" అనే ఫలితాన్ని కనిపెట్టారని అంటున్నారు. "డిసిన్టిగ్రేటెడ్" అంటే "విచ్ఛిన్నకర లక్షణం" అని అర్ధం. మరింత విడమరచి చెప్పాలంటే ఈ నిర్మాణాల కిందున్న నేలలో పైకి రాయిమాదిరి కనిపించే భౌతిక స్వరూపం చూడ్డానికి గట్టిగా-పటిష్ఠంగా ఉన్నా., చివరికి దీని అసలు స్వరూపం మాత్రం విఛ్చిన్నమయ్యేదని ఇంజనీర్లకు తెలిసిపోయింది. ఇక్కడే వీళ్ళు ఇరుక్కుపోయారు. ఎలా అంటే ప్రస్తుత కూలిన ప్రదేశంలో పిల్లర్ల నిర్మాణం జరిగినప్పుడు "హెచ్‌డిఆర్" పరీక్షని ముందుగా చేసి ఉండాలి. ఇలా చేసి ఉంటే ఇక్కడి భూమిలో కనిపించేవి రాళ్ళల్లా ఉన్నా అవి మోసం చేస్తున్నాయని గ్రహించి., తదనుగుణమైన మరో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చి పటిష్ట పునాదులతో నిర్మాణాలు చేపట్టి ఉండేవాళ్ళు. కాబట్టి నిర్మాణానికి ముందు సాయిల్‌బేరింగ్ కెపాసిటీని అంచనా వేయలేదని (మట్టి సామర్ధ్యం) ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. నిట్ నిపుణుల పరిశీలన సందర్భంగానే ఈ విషయం రుజువైందనేది నగ్నసత్యం. సాయిల్‌బేరింగ్ కెపాసిటీ పరీక్ష చేసి ఉంటే ఇలా జరిగేది కాదు. ప్రభుత్వం తమను కంగారు కంగారు పెట్టేసినందువల్లనే ఈ ఉపద్రవమని సాకు చెబుతున్న ఇంజనీర్లు ఇంకో విషయాన్ని గ్రహించాలి. మొత్తం ప్రాజెక్టంతా మరి ఇలానే చేసి ఉంటే పెనువిపత్తు తప్పదుకదా. సంబంధిత కీలక విభాగం దీనిపై స్పష్టత ఇవ్వాలి. ఎస్‌బిసి పరీక్ష చేసిన తరువాతే పిల్లర్ పునాది తీశామని బల్లగుద్ది ఆధారాలతో సహా సమాజం ముందు పెట్టాలి. లేకపోతే ఈ అనుమానాలు ఆరోపణలు అన్నీ నిజాలైకూర్చుంటాయి.

**పిల్లర్ కాదు.. శ్లాబూ బీటలువారింది**

పాపం ఇంజనీర్లు గమనించారో లేదో గానీ., రామవరం-కమలాపురం పంప్‌హౌస్‌ల మధ్యన కూలింది కేవలం డ్రెయిన్ క్రాస్ స్ట్రక్చర్ పిల్లరే కాదు. దాని పైభాగపు శ్లాబు కూడా కదిలింది. పైకెక్కి చూస్తే ఎవరికైనా ఇది కనపడుతుంది. కింద బలమైన ఊతం లేనప్పుడు పైనుండే నిర్మాణం ఎలాగూ బలహీనపడుతుంది. ఇంజనీర్లు ఎంత సమర్ధించుకున్నా ఇది సర్వసాధారణం. పిల్లర్‌లేకున్నా పైపోర్షన్‌కి ఇబ్బంది లేదని వీళ్ళు చెప్పగలరా ? ఒకవేళ ఆ మాటఅంటే కనుక అసలు కిందిభాగంలో పిల్లర్ నిర్మాణమే అవసరం లేదు కదా. నిర్మించారంటే అర్ధమేంటి..పై భాగానికి ఇది సపోర్ట్‌గా ఉండాలనే కదా. అంతే కాదు., ఈ సంఘటనలో ఈ ఇంజనీర్లు చెబుతున్న విషయాలు చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నాయి. వీళ్ళేమంటారంటే., కూలిన పిల్లర్‌ని తీసేసి దాని స్థానంలో అదే ప్రదేశంలో కొత్తదాన్ని లేపుతామంటున్నారు. మరి పై శ్లాబుకి దీన్ని అతికించడం దానికి దన్నుగా దీన్ని నిలబెట్టడం సాధ్యమా అనేది ప్రశ్నార్ధకం. ఆమాటే అంటే అదేమీ ఇబ్బంది లేదనీ., పైవి ఎలాగూ గడ్డర్లే కదా అంటారు. ఎన్ని ఆపసోపాలు పడ్డా పై శ్లాబుకూడా నేలకూలే పరిస్థితి కనిపిస్తున్నది. ఇంజనీర్లు ముందానంగతి చూసుకోవాలి

**సైడ్ లెయింగ్ సర్వనాశనమైంది**

పాసెజ్ పిల్లర్ నిర్మాణంలో ఇంజనీర్లు ఎంత అక్రమానికి పాల్పడ్డారో అక్షర రూపంలో చెబితే అర్ధం కాదు. అక్కడికి వెళ్ళి చూస్తే తుగ్లక్ నిర్ణయాలనిపించక మానదు. ఇప్పుడేదైతే కూలిందో ఈ పిల్లర్‌ని "కెనాల్ సైడ్ లెయింగ్" లో కలిపి నిలబెట్టేశారు. కాలువ మధ్యలో ఎలాగూ రెండు పిల్లర్లు బలంగా ఉన్నాయి కదా మళ్ళీ దీనికి కూడా పునాది ఎందుకనుకున్నారో ఏమోగానీ., నిజంగా తుగ్లక్ పరిజ్ఞానాన్నే వాడారు. లెయింగ్‌లో కలిపి పిల్లర్ నిర్మించేశారు. కనీసం పునాది తీసినట్లుగా అక్కడ ఆనవాళ్ళు లేవు. పైగా ఓ ఇంజనీర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ 4 వప్యాకేజ్ చాలా ప్రమాదకరమైందని, చూడ్డానికి నల్లరాళ్ళల్లా అనిపిస్తాయి గానీ., తీరా బలమైన రాళ్ళని భ్రమపడి ఆమేరకు కాంక్రీట్ పనులు చేస్తే ఇలానే కుప్పకూలుతాయని చాలా హాస్యాస్పదంగా వ్యాఖ్యానించారు. కంటికి రాళ్ళల్లా కనిపిస్తే అవి రాళ్ళో మట్టో కూడా పరీక్ష చేయకుండానే వీళ్ళు కాంక్రీట్ వర్కు చేసేస్తారా ? మరి అలానే చేస్తున్నారిక్కడ. లెయింగ్‌లో కలిపి ఏదో తూతూమంత్రంగా పిల్లర్ వేయడం వల్ల, పిల్లర్‌తో పాట అటు ఇటూ దీనికి ఆనుకుని ఉన్న లెయింగ్ భాగమంతా ఛిద్రమైంది. ఆ పెచ్చుల్ని పరిశీలించేందుకు సందర్శకులను పంపాలి. ఎంత మందంతో ఉన్నాయో., ఆ ధ్వంసమైన సిమెంట్ ముక్కల్లో ఎంత నాణ్యత ఉన్నదో తేలిపోతుంది. అంతే కాదు కూలకుండా ప్రస్తుతానికి నిలబడి ఉన్న కుడి వైపు లెయింగ్‌లోని పిల్లర్ బతుక్కూడా భవిష్యత్తులో ఇలాగే ఉండొచ్చనే అనుమానాలు కలుగుతాయి. సీతారామా అవినీతికి సంబంధించి మరిన్ని ఆసక్తికర విషయాలను సీరియల్‌గావెల్లడించడం జరుగుతుంది. ఇక్కడో ట్విస్ట్ ఉంది. గురువారం నాడు పిల్లర్ కూలిన ప్రదేశాన్ని సీడీఓ సీఈ మోహన్‌కుమార్, మైనర్ సీఈ రఘునాధరావు, క్వాలిటీ కంట్రోల్ సీఈ వెంకటకృష్ణ, ఇరిగేషన్ సీఈ రమేష్‌కుమార్ లు పరిశీలించారు. గమ్మత్తేంటో తెలుసా ఇదే డిజైన్ టీం నిలువునా కూలిపోయిన స్ట్రక్చర్‌ని డిజైన్ చేశారట. దీనిపై రేపటి సంచికలో ఆసక్తికర కథనాన్ని అందించడం జరుగుతుంది. డిజైనిచ్చిన వారే విచారణ జరిపితే ఇదెంత హాస్యాస్పదమో సవివరంగా అందిస్తాం.

# సిఎంఆర్‌ఎఫ్ బిల్లుల జారీలో అవకతవకలు

**(మొదటి పేజీ తరువాయి..)**

నోటీసులు జారీ చేసి ఆస్పత్రుల రిజిస్ట్రేషన్లను క్యాన్సిల్ చేస్తున్నట్లు నోటీసులు జారీ చేశారు. సిఎంఆర్‌ఎఫ్ రియంబర్స్‌మెంట్ అవకతవకల అంశంలో పాల్గొన్న ఆస్పత్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి బ్లాక్‌లిస్టులో ఉన్న ఆస్పత్రుల రిజిస్ట్రేషన్లను రద్దు చేశారు.


సిఎంఆర్‌ఎఫ్ బిల్లుల అవకవతకలకు పాల్పడిన ఆస్పత్రులు ఇవే....


1. హర్యానా హాస్పిటల్, అమీర్‌పేట, హైదరాబాద్
2. జననీ హాస్పిటల్, మాదన్నపేట్, మెయిన్‌రోడ్ సైదాబాద్
3. డెల్టా హాస్పిటల్, హస్తినాపూర్, రంగారెడ్డి జిల్లా
4. శ్రీరక్ష హాస్పిటల్. బిఎన్‌రెడ్డి నగర్, హైద్రాబాద్
5. ఎంఎంఎస్ హాస్పిటల్, ఎల్‌బినగర్, హైద్రాబాద్
6. నవీన మల్టిస్పెషాలిటీ హాస్పిటల్, మిర్యాలగూడ
7. అమ్మ హాస్పిటల్, నల్గొండ
8. మహేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మిర్యాలగూడ
9. సప్తగిరి హాస్పిటల్ జమ్మికుంట, కరీంనగర్
10. శ్రీసాయి మెటర్నటీ. సర్జికల్, జనరల్ హాస్పిటల్, పెద్దపల్లి
11. అరుణశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఐఎస్‌సాదన్ ఎస్‌రోడ్, హైద్రాబాద్
12. శ్రీకృష్ణ హాస్పిటల్ సైదాబాద్, హైద్రాబాద్
13. ఏడిఆర్ఎం మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, రామంతపూర్, హైద్రాబాద్
14. ఎంఎంవి ఇందిర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట్. హైద్రాబాద్
15. శ్రీసాయి తిరుమల హాస్పిటల్ బైరమల్లగూడ, హైద్రాబాద్
16. రోహిణి మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్, హన్మకొండ
17. శ్రీ సంజీవని హాస్పిటల్, మహబూబాబాద్ టౌన్
18. గ్లోబల్ మల్టిస్పెషాలిటీ హాస్పిటల్. ఖమ్మం
19. శ్రీకర మల్టిస్పెషాలిటీ హాస్పిటల్, ఖమ్మం
20. డాక్టర్ జెఆర్‌ప్రసాద్ హాస్పిటల్, ఖమ్మం
21. శ్రీ వినాయక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్, ఖమ్మం
22. శ్రీసాయి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, ఖమ్మం
23. వైష్ణవి హాస్పిటల్, ఖమ్మం
24. సుజాత హాస్పిటల్, ఖమ్మం
25. సిద్దార్ధ హాస్పిటల్, మహబూబాబాద్
26. న్యూఅమృత హాస్పిటల్, ఖమ్మం




27. అరెంజ్ హాస్పిటల్, ఖమ్మం
28. మెగాశ్రీ హాస్పిటల్, ఖమ్మం

ఆయా ఆస్పత్రులకు ఈనెల 25న డైరక్టర్ ఆఫ్ ది పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ డిపార్ట్‌మెంట్ మెమో నెంబర్ 24,23/బి/0025న సంబంధిత డియంఅండ్‌హెచ్‌వోలకు మెమో జారీ చేశారు. సిఎంఆర్‌ఎఫ్ నిధులు కొల్లగొట్టేందుకు పేషంట్ల పేరుతో నకిలీ బిల్లులు ఇచ్చినట్లు సిఐడి, వైద్యఆరోగ్యశాఖ అధికారులు సిఎం రిలీఫ్‌ఫండ్ జారీచేసే వింగ్ ఇతర శాఖల అధికారులతో కలిసి చేపట్టిన ధర్యాప్తులో వాస్తవాలు వెల్లడి కావడంతో 2022న సంవత్సరంలో ఆయా ఆస్పత్రులను బ్లాక్‌లిస్టులో ఉంచారు. తుది విచారణ అనంతరం ఆయా ఆస్పత్రుల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తున్నట్లు ఆస్పత్రుల నిర్వాహకులకు స్పీడ్‌పోస్టు ద్వారా నోటీసులు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. వాస్తవంగా ఈనెల 25న వెలువడిన మెమోను తక్షణమే అమలు చేయాల్సి ఉండగా జిల్లాలోని డియంఅండ్‌హెచ్‌వో కార్యాలయం నుంచి సంబంధిత ఆస్పత్రులకు స్పీడ్‌పోస్టు ద్వారా నోటీసులు జారీ చేసేందుకు తీవ్ర జాప్యం చేశారు.





The list of hospitals communicated is as under.

| Sl.No. | Name of the Hospital | District |
|---|---|---|
| 1 | Hiranyaa Hospital, Meerpet, Hyderabad | Ranga Reddy |
| 2 | Janani Hospital, Madannapet Main Road, Saidabad | Hyderabad |
| 3 | Delta hospital, Hasthinapuram, R.R. District | Ranga Reddy |
| 4 | Sree Raksha Hospital, B.N. Reddy Nagar, Hyderabad | Ranga Reddy |
| 5 | MMS Hospital LB Nagar, Hyderabad | Ranga Reddy |
| 6 | Naveena Multispeciality Hospital, Miryalaguda | Nalgonda |
| 7 | Amma Hospital, Nalgonda | Nalgonda |
| 8 | Mahesh Multispecialty Hospital, Miryalaguda | Nalgonda |
| 9 | Sapthagiri Hospital, Jammikunta, Karimnagar | Karimnagar |
| 10 | Sri Sai Maternity, Surgical, & General Hospital, Peddapally | Peddapally |
| 11 | Aruna Sree Multi Specialty Hospital, IS Sadan X road, Hyderabad | Hyderabad |
| 12 | Sri Krishna Hospital, Saidabad, Hyderabad | Hyderabad |
| 13 | ADRM Multispecialty Hospital, Ramanthapur, Hyderabad | Hyderabad |
| 14 | MMV Indira Multi Speciality Hospital, Kothapet, Hyderabad | Ranga Reddy |
| 15 | Sri Sai Tirumala Hospital, Bairamalguda, Hyderabad | Ranga Reddy |
| 16 | Rohini Medicare Private Ltd., Hanamkonda | Hanmakonda |
| 17 | Sri Sanjeevani Hospital, Mahabubabad Town | Mahabubabad |
| 18 | Global Multispecialty Hospital, Khammam | Khammam |
| 19 | Srikara Multispecialty Hospital, Khammam | Khammam |
| 20 | Dr Jr Prasad Hospital, Khammam | Khammam |
| 21 | Sri Vinayaka Super Specialty Hospital, Khammam | Khammam |

**బడా ఆస్పత్రులను ఎందుకు వదిలేశారు...?**

ఖమ్మం జిల్లాలో పేరుమోసిన బడా ఆస్పత్రుల్లో విచ్చలవిడిగా సిఎంఆర్‌ఎఫ్ రియం బర్స్‌మెంట్ కోసం ప్రతిరోజు బిల్లులను జారీ చేస్తున్నారు. చిన్నపాటి వైద్యానికి కూడా పెద్దపెద్ద రోగాలు సంభవించినట్లు వాటికి లక్షల్లో బిల్లులు అయినట్లు అనేకమంది వైద్యులు పరీక్షించినట్లు వాటికి అవసరమైన మందులు, స్కానింగ్‌లు చేసినట్లు దొంగబిల్లులు సృష్టించి బాధితులకు చెప్పబడుతున్నట్లు పేషంట్ల పేరుతో సిఫార్సు బిల్లులను అందజేస్తున్నారు. ఖమ్మంలో దాదాపు 23 ఆస్పత్రులపై విచారణ చేపట్టి వాటిని బ్లాక్ లిస్టులో ఉంచుతున్నట్లు వాటికి సంబంధించిన వివరాలను గత మూడేళ్ల క్రితమే విడుదల చేశారు. కొన్ని ఆస్పత్రులను మినహాయిస్తూ కేవలం ఖమ్మంలో పది ఆస్పత్రులపైనే రిజిస్ట్రేషన్ల రద్దు చేస్తున్నట్లు నోటీసులు జారీ చేయడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. అంతేకాకుండా ఖమ్మంలో రాజకీయ పలుకుబడి ఉన్నతాధికారుల వద్ద తమ పలుకుబడులను కలిగి ఉన్న అనేక ఆస్పత్రుల్లో సిఎంఆర్‌ఎఫ్ నిధుల రియంబర్స్‌మెంట్ కోసం బిల్లులు జారీ చేస్తున్న కూడా అటువంటి వారిపై చర్యలు తీసుకులేకపోవడం పైనుండి వచ్చే ఒత్తిడిలే కారణమని పలు ఆస్పత్రుల నిర్వాహకులు చర్చించుకోవడం విశేషం. ప్రస్తుతం ఖమ్మంలో నోటీసులు జారీ చేసిన ఆస్పత్రులు కొన్ని గతంలోనే మూతపడ్డాయి. మరికొన్ని మనుగడ లేకుండాపోయాయి. ప్రస్తుతం నోటీసులు జారీ చేసిన కూడా యధేచ్చగా ఆస్పత్రులు కొనసాగడం గమనార్హం. వైద్యఆరోగ్యశాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. సిఎంఆర్‌ఎఫ్ నిధుల బిల్లుల వ్యవహారం కాకుండా ఆస్పత్రుల అనుమతులు వాటి నిర్వహణ తీరు లిఫ్ట్‌ల పనితీరు పార్కింగ్, ఫైర్‌సేఫ్టింగ్, డాక్టర్ల పనితీరు ఆస్పత్రుల్లో ల్యాబ్ మెడికల్‌షాపుల పనితీరు అర్హత లేని సిబ్బంది ఇలా చెప్పుకుంటూ పోతే అనేక లోటుపాట్లు కళ్లి ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల పనితీరును పర్యవేక్షించాల్సిన అధికారులు మాముళ్ల మత్తులో మునిగిపోయి కనీసం ఆచాయలకు కూడా వెళ్లకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. వీటంతటికి కారణం డబ్బుకు దాసోహం కావడం రాజకీయ ఒత్తిళ్లకు లోను కావడం వంటి పరిణామాలే కారణమని చర్చించుకుంటున్నారు.


**- ఆస్పత్రులపై చర్యలు చర్చనీయాంశంగా మారింది -**

రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రైవేట్ ఆస్పత్రుల వ్యవహార శైలి ముఖ్యమంత్రి సహాయనిధి సొమ్మును అడ్డదారిలో దోచుకునేందుకు వేసిన పన్నాగాలు బెడిసికొట్టాయి. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ సిఐడి చేపట్టిన దర్యాప్తు వెరశి ఆస్పత్రులు మూతపడే పరిస్థితికి దారితీశాయి. దీంతో మిగిలిన ఆస్పత్రుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మిగిలిన ఆస్పత్రుల పరిస్థితి ఏమిటనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదులు వచ్చిన లేదా కొన్ని ఆస్పత్రులు ధర్యాప్తు చేపట్టి మధ్యలో వదిలేసిన ఆస్పత్రుల వ్యవహారశైలిపై ఇప్పుడు ఆస్పత్రి వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. నోటీసులు జారీ చేసిన ఆస్పత్రులు మూతపడకుండా యధేచ్చగా కొనసాగడం కొసమెరుపు.

# బావిలో పడి బాలుడు మృతి..

## - మానవత్వం చాటిన పెంట్యాల పుల్లయ్య...

చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 18 :


ఫైల్ ఫోటో



ప్రమాదవశాత్తు బావిలో పడి బాలుడు మృతి చెందిన సంఘటన నమండల పరిధిలో ప్రొద్దుటూరు గ్రామంలో చోటుచేసుకుంది స్థానికులు కుటుంబీకులు తెలిపిన వివరాలు మేరకు స్టేషన్ ఘన్ పూర్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబం బ్రతుకుతెరువు కోసం ఒక సంవత్సరం క్రితం పొద్దుటూరు గ్రామానికి వలస రావడం జరిగింది అన్నారు ప్రొద్దుటూరు గ్రామంలో పంచాయితీ ఆఫీస్ దగ్గర చిన్న గుడారం వేసుకొని పాత ఇనుప రాతండ సామాన్లు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు... ఈ క్రమంలో యాకూబ్ అనే 14 సంవత్సరాల బాలుడు రెండు రోజుల క్రితం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదనీ వారు తెలిపారు యాకూబ్ కి మతిస్థిమితం సరిగా లేదని తెలిపారు దీంతో రెండు రోజుల నుంచి యాకుబ్ వారు వెతకగా బావిలో మృతదేహం ఉందని గ్రామస్తులు తెలిపారు ఆ మృతదేహం యాకూబ్ అని తెలిపారు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెంది ఉంటాడని వారు అన్నారు ఎంతో నిరుపేదకు చెందిన యాకుబ్ కుటుంబ పరిస్థితి తెలుసుకున్న టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య చలించి పోయారు వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దగ్గర ఉండి పోస్టుమార్టం చేయించి సుమారు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఒక వాహనంలో మృతదేహాన్ని సొంత గ్రామామైన ఘనపూర్ వెళ్లేందుకు ఏర్పాటు చేశారు ఎంతో మానవత దృక్పథంతో ముందుకు వచ్చిన పెంట్యాల పుల్లయ్యను పలువురు అభినందనలు తెలిపారు.

# అర్ధరాత్రి అక్రమ మట్టి తోలకాలు

## - జేసీబీలతో భారీగా తవ్వకాలు

## - అనుమతులు లేకుండానే అక్రమ దందా

పాల్వంచ, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:



రోజురోజుకు అక్రమార్కుల దందాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. అసలు ఎలాంటి అనుమతులు లేకుండా.. పగటి వేళ ఎవరైనా చూస్తారేమో అన్న ఉద్దేశంతో అక్రమార్కులు చీకట్లో తమ అక్రమ దందాకు తెర లేపుతున్నారు. కొంచెం చీకటి అయితే చాలు ఇక భారీ యంత్రాల శబ్దాలు, ట్రాక్టర్ల మోతతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పాల్వంచ పట్టణంలోని గుడిపాడు, బంగారుజాల ప్రాంతాల్లో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. జేబీసీలతో పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా పేట చెరువులో ఓ వెంచర్‌లకు మట్టిని తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా.. ఎటువంటి మట్టి తోలకాలకు అనుమతులు ఇవ్వలేదని చెప్పడం గమనార్హం. అయితే అధికారులు తెలిసినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మట్టి తోలకాలు జరుగుతున్నాయని చెప్పినా కానీ అధికారులు ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, రాత్రి సమయాల్లో అక్రమ మట్టి తోలకాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# 500ల కేజీల గంజాయి పట్టివేత

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

అక్రమంగా సరిహద్దులు దాటిస్తున్న గంజాయిని స్థానిక ఎక్పోస్టు వద్ద నార్కొటిక్ అధికారులు శుక్రవారం పట్టుకోవడం జరిగింది. ఏపి నుండి తెలంగాణ మీదుగా మహారాష్ట్రకు ఓ లారీలో తరలిస్తుండగా ముందస్తు సమాచారం మేరకు స్థానిక చెక్‌పోస్టు వద్ద నార్కొటిక్ అధికారులు, స్థానిక పోలీస్‌లు తనిఖీలు జరిపారు. ఈ తనిఖీలో లారీలో 500ల కేజీల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకొన్నారు. అదే విధంగా లారీని, ముగ్గురు వ్యక్తులను నార్కొటిక్ అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# రైతులకు మేలు చేసేందుకే భూ భారతి

## - గత ధరణితో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కరకగూడెం,ప్రభాతవార్త:



రైతులకు మేలు చేసేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాసిల్దార్ నాగప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన కార్యక్రమానికి ఆర్డిఓ దామోదరావుతో కలిసి శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూసమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకుంటే నిర్దేశించిన సమయంలో స్థానిక తాసిల్దారులు పరిష్కరిస్తారన్నారు.ఈ చట్టం ద్వారా భూములకు సంబంధించి అవినీతిని అరికట్టి రెవెన్యూ శాఖను బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ స్టడీ కోసం ప్రత్యేకించి కొన్ని మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం భూ వివాదాలకు పరిష్కారం చూపుతుందని పేర్కొన్నారు. వివాదాలకు తావు లేకుండా రైతుల భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ కొత్త చట్టాన్ని తెచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా రికార్డుల్లో తప్పుల సవరణలకు ఆస్కారం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయనున్నట్లు చెప్పారు. వారసత్వంగా వచ్చిన భూములకు ముందు సమగ్ర విచారణ చేస్తామన్నారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. మే 1 నుంచి 31 వరకు పరిశీలన చేసిన అనంతరం జూన్ 2నుంచి పట్టాలు ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని తెలిపారు.భూ సమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ ప్రభుత్వంభూ భారతి చట్టాన్ని తెచ్చిందని దీని ద్వారా రైతులకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణిలో చాలా పొరపాట్లు జరిగాయని, అర్హులైన రైతులు నష్టపోగా పాలకులు వేల ఎకరాల భూమిని కబ్జా చేశారని అన్నారు. ధరణి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని గుర్తించి క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. అధికారులు గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంతోపాటు ఈ చట్టంతో కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, ఏడిఏ తాతారావు, తాసిల్దార్ నాగప్రసాద్, ఎంపీడీవో దేవ వర కుమార్, ఎంపీఓ మారుతి, డిప్యూటీ తాసిల్దార్ నాగయ్య,వ్యవసాయ శాఖ అధికారులు ప్రశాంత్ ,అనిల్, వైద్యాధికారి కారం మాదు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:



మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన బండి అనిల్ అనే యువకుడు బుధవారం సాయంత్రం నుండి కనబడటం లేదు అని అనిల్ కుటుంబ సభ్యులు అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అశ్వాపురం పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం అడివికి వెళ్లిన ఒక వ్యక్తి కి ఒక చెట్టుకు ఉరివేసుకొని చనిపోవడం చుసిన ఆ వ్యక్తి గ్రామస్థులకు సమాచారమివ్వగా సంఘటన స్థలం కు కొందరు వ్యక్తులు వెళ్లగా బుధవారం అదృశ్యం అయిన బండి అనిల్ అని నిర్ధారించడం జరిగింది. అనిల్ మృతి కి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడు అనిల్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనిల్ మృతదేహాని కి సంఘటన స్థలం లోనే పోలీసులు ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది. అనిల్ మృతి పై అశ్వాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫైనాన్స్ వేధింపులతో యువకుడు ఆత్మహత్య

## - కేసు నమోదు చేసిన ఎస్ఐ మధుబాబు

బోనకల్, ప్రభాతవార్త:


ఫైల్ ఫోటో

ఎల్ అండ్ టి ఫైనాన్స్ కంపెనీ వేధింపులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గోవిందపురం ఎల్ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... ఎల్ అండ్ టి కంపెనీ ద్వారా లోను తీసుకున్నామని, తీసుకున్న లోన్ తో ట్రాక్టర్ కొనుగోలు చేశామని దీనితో రెండు నెలల నుండి నెలవారీ కిస్తీ కడుతూ వస్తున్నామని, మూడవ నెల కిస్తీ ఆగిపోవడంతో ఫైనాన్స్ కంపెనీ వారు ఇంటికి వచ్చి పదేపదే వేధింపులతో గురి చేశారని ఆ వేధింపులు తాళలేక మా కుమారుడు సైదా మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యులు బోనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంటనే ఎస్సై మధుబాబు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గోవిందపురం ఎల్ గ్రామం, నిందితుడు పోటు రాధాకృష్ణ ఫైనాన్స్ మొత్తానికి ఈఎంఐ చెల్లించమని భరించలేని వేధింపుల కారణంగా పురుగుమందుల విషం తాగి మరణించాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతల పేర్లు చేర్చడం విడ్డూరం

-భయంతోనే అక్రమ కేసులను బనాయిస్తున్న బీజేపీ

-రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ,రాహుల్‌గాంధీల పేర్లను ఛార్జ్ షీట్‌లో చేర్చడాన్ని విడ్డూరమని రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య అన్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పొదెం వీరయ్య మాట్లాడుతూ .. దేశంలో కులగణన అడ్డుకోవడానికే సోనియా, రాహుల్ పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని,రాహుల్ ని చూసి ప్రధాని మోదీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భయపడుతుందని, దేశవ్యాప్తంగా ఈవీ మిషన్లు కాదు, బ్యాలెట్ పేపర్ కావాలన్న ఏఐసీసీ ప్లీనరీ నిర్ణయానికి బిజెపి మనుగడ కష్టమని భావిస్తుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలే కాంగ్రెస్ ను గెలిపించుకుంటారని పేర్కొన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబానికి దేశ ప్రజలు అండగా ఉన్నారని, భారతదేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి అఖిలభారత కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, భారత దేశంలోని అన్ని మతాలను ఏకం చేస్తూ నడవాలన్న కాంగ్రెస్ అభీష్టాన్ని తిరగరాస్తు ముస్లింలకు అన్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును మొన్న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన విషయం అని, దాన్ని తిరస్కరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాల్లో తీర్మానం చేయడం పట్ల భయభ్రాంతులకు గురై కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు మీద కేసులు పెట్టడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా ఆర్టీసీ మర్యాదపూర్వక దినోత్సవం



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆదేశాల మేరకు ఆర్టీసీ మర్యాదపూర్వక దినోత్సవం భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ తిరుపతి ప్రయాణికులకు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాలు, ఆర్టీసీ లోగోతో కూడిన కీచైన్ అందించారు. ఈ కీచైన్ పై ఉన్న స్కానర్ ఉపయోగిస్తే ఆర్టీసీకు సంబంధించిన విషయాలన్నీ తెలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిఐ గౌతమి, స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు, వెల్ఫేర్ మెంబర్ కవిత, ఎమ్మెస్ రావు, ఆర్కె ప్రసాద్, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టం నూతన బిల్లుపై భగ్గుమన్న ముస్లింలు

-కేంద్ర వైఖరిపై నిరసన ప్రకటిస్తూ ర్యాలీ

-సంఘీభావం తెలిపిన డా.తెల్లం వెంకట్రావు, పొదెం వీరయ్యలు

-మద్దతు పలికిన పలు రాజకీయ పార్టీలు



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డ్ చట్టం బిల్లు సవరణ వ్యతిరేకిస్తూ అన్ని మసీద్ కమిటీల ఆధ్వర్యంలో భద్రాచలంలో ముస్లింలు కదం తొక్కారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల,వెంకటాపురం,వాజేడు మండలాల నుంచి పెద్ద ఎత్తున భద్రాచలం తరలివచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ర్యాలీకి భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. అదేవిధంగా సిపిఎం,టిఆర్ఎస్ నాయకులు కూడా తమ మద్దతు తెలిపారు. కొత్త వక్ఫ్ చట్టం సవరణపై కేంద్రం వైఖరి నశించాలని, హిందూ,ముస్లిం, క్రిస్టియన్ల ఐక్యత వర్ధిల్లాలని, సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...కేంద్రంలో మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగానికి కూడా తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ముస్లింలు, క్రైస్తవులు,సిక్కులకు వ్యతిరేక చట్టాలు తీసుకురావటం జరుగుతోందని విమర్శించారు. అందులో భాగంగానే ఎన్నో ఏళ్లుగా ఉన్న ఒక చట్టాన్ని కూడా సవరించి ఈ దేశంలో వారికున్న తొమ్మిది లక్షల ఎకరాల భూములను లాక్కునే విధంగా పార్లమెంటులో బిల్లు పాస్ చేయడం జరిగిందని, ఇది ముస్లింల చట్టాన్ని హరించే విధంగా ఉందని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశంలో అన్ని పార్టీలు కూడా ముస్లింలకు మద్దతు ఇస్తున్నాయని ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్లా షఫీ, అలీ పాషా, అజీమ్, జిందా, సుకూర్, మస్తాన్,అక్బర్, అలీమ్ ఖాన్, రహీం,జాకీర్, ఖాదర్ లతోపాటు దుమ్ముగూడెం, చర్ల,వెంకటాపురం మండలాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సొసైటీ ర్యాంపులు గుట్టుగా మొదలు పెట్టడం ఏంటి?

-ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్,ఇరప.రాజు



**చర్ల, ప్రభాతవార్త :**
చర్ల మండలంలో ఆదివాసీ సొసైటీ ఇసుక రీచ్‌లు గుట్టుగా మొదలు పెట్టడం వెనుక ఆంతర్యం ఏమిటో ఉన్నతాధికారులు నిజాలు నిగ్గు తేల్చాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప. రాజు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.అసలు చర్ల మండలంలో ఎన్ని ర్యాంపులు మంజూరు అయ్యాయి? వాటి గురించి విధివిధానాలు రెవిన్యూ అధికారులకు తెలియకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఓ వైపు సొసైటీ ఇసుక రీచ్ లో ఆదివాసీ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చెపుతున్న అధికారులు.. మరోవైపు బడాబాబులకు సొసైటీ ర్యాంపుల్లో రెడ్ కార్పెట్ పరచడం ఏంటని మండిపడ్డారు. ఇప్పటికే డీ సిల్టింగ్ పేరిట డైరెక్ట్ లోడింగ్ అంటూ ఆదివాసీ ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని,మళ్లీ అదే పంథాలో సొసైటీ ఇసుక ర్యాంపులు నడుపుతున్నారని ఆరోపించారు.ఇందుకు సాక్ష్యం సొసైటీ ర్యాంపులు గుట్టుగా మొదలు పెట్టడమే అన్నారు.ఆయా గ్రామాల్లో సొసైటీ ర్యాంపు ఉన్నట్లు సదరు గ్రామ ప్రజలకే తెలియని పరిస్థితులు దాపురించాయని అన్నారు.తమ గ్రామాల్లో ర్యాంప్ ఎక్కడిది అంటూ అమాయక ఆదివాసీ ప్రజలు ఆశ్చర్య పోతుంటే మరోవైపు బడాబాబులు ఏకంగా గోదారిలో తవ్వకాలు మొదలు పెడుతున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం దారిలోనే నూతన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పోతుందని, ఆదివాసీ చట్టాలను విస్మరించి పీసా గ్రామసభలు పెట్టకుండా తమ నాయకులకు వక్రమార్గాన ఇసుక ర్యాంపులను కట్టబెట్టి ఆదివాసీల ఉసురుతీస్తున్నారని, పద్ధతి మార్చుకోకపోతే గత ప్రభుత్వానికి మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా ప్రజాగ్రహానికి గురవుతుందని జోష్యం చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సాయికుమారి హఠాన్మరణం

-దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మాదాసు సాయి కుమారి శుక్రవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాదాసు సాయికుమారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సాయికుమారి హఠాన్మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. భగవంతుడు కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు, పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే ఆరాధనలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం కెయిన్‌పేట కాంపౌండ్ చర్చిలో గుడ్ ఫ్రైడే ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ వై.రవికుమార్ యేసుక్రీస్తు శిలువపై పడిన శ్రమలు గురించి బోధించారు. ప్రార్ధనల్లో ములకపాడు, వర్క్‌షాపు, హస్పిటల్ ఏరియా, దుమ్ముగూడెం సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్ధనలు చేశారు. అదేవిధంగా సీపీయం పార్టీ నాయకులు యలమంచి వంశీ, మర్మం చంద్రయ్య, కారం పుల్లయ్య గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జీ.కిషోర్, డీ.సారిక, జీ.రమేష్, బీ.సునంద, వై.సుమతి, డీ.రాజేశ్వరరావు, బీ.కమలకుమారి, పాల్గొన్నారు.

## దోమలవాగును మినీ రిజర్వాయర్‌గా చేయండి

-1405 ఎకరాల్లో 11 గ్రామాల రైతులకు లబ్ది

-ఎమ్మెల్యే పాయంకు కాంగ్రెస్ నేతలు, రైతుల వినతి

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని టేకులచెరువు సమీపంలో దోమలవాగును మినీ రిజర్వాయర్గా తీర్చిదిద్దాలని... అలా చేస్తే మండలంలోని టేకులచెరువు, లక్ష్మీపురం, సంజీవరెడ్డిపాలెం, బూర్గంపహాడ్, మోరంపల్లిబంజర్, అంజనాపురం, నకిరిపేట, గోపాలపురం, పోలవరం, కొమ్ము నకిరిపేట, వేపలగడ్డ పరిధిలోని 1405 ఎకరాల్లో 11 గ్రామాల రైతులకు లబ్దిచేకూరుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును స్థానిక కాంగ్రెస్ నేతలు, రైతులు మణుగూరులోని ఆయన నివాసంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. దోమలవాగు చెరువుకు పై భాగాన సీతారామ ప్రాజెక్టు కాలువ పోతుండటంతో దోమలవాగు చెరువును అనుసంధానం చేస్తే 1405 ఎకరాల ఆయకట్టు బాగుపడుతుందని, సీతారామ కాలువ లింక్ ను ఈ చెరువుకు అనుసంధానం చేయాలని తద్వారా రైతులకు అన్నివిధాలుగా లబ్దిచేకూరుతుందని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని, అలాంటి రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, రైతులకు మేలు చేసేందుకు త్వరలోనే దోమలవాగు వద్ద మినీ రిజర్వాయర్ ఏర్పాటుకు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి రైతుల కోరికను నెరవేర్చేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంపై సంబంధిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, నాయకులు బాదం రమేష్ రెడ్డి, బాదం నాగిరెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, భజన సతీష్, మందా నాగరాజు, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, ఇంగువ రమేష్, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సర్పా వెంకటేశ్వర్లు, సపావత్ సీతారాం, తేజావత్ పున్న, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలు భూములు లాక్కోవడానికి వక్ఫ్ చట్ట సవరణ

**సారపాక, ప్రభాతవార్త :**



ముస్లింలు భూములు లాక్కోవడానికి వక్ఫ్ చట్ట సవరణ చేయడానికి బీజేపీ ప్రభుత్వం పూనుకుందని సీపీయం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం అవాజ్ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో సారపాక గాంధీ విగ్రహం దగ్గర నిరసన తెలియజేయగా, సిపిఎం పార్టీ మండల కమిటీ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ .. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింలను ఆర్థికంగా సామాజికంగా అణిచి వేయాలని, అనగ దొక్కాలని వారికి ఉన్న హక్కులని కాల రాస్తూ వక్ఫ్ చట్ట సవరణ తీసుకొచ్చారని, దాన్ని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తూ వారి హక్కుల్ని కాపాడే విధంగా వారి చట్టాలు వారికి ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే అబిదా, పాపినేని సరోజన, ఐలమ్మ, పద్మ, రాధ, మోలాబి, ఎస్కె నూర్జాన్, జరీనా, సహిదా, పీ.సాధిక, షకీరా, గౌస్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రవిబాబుకి అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు

*కొత్తగూడెం, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*
తాను ఎంచుకున్న రంగానికి వన్నె తెచ్చే వ్యక్తి.. తన సేవలతో ఆకట్టుకొని నిరుపేదలకు సైతం మంచి నాణ్యమైన వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో గిరిజన బిడ్డ కదిలాడు. తనకు తెలిసిన పనిని వందశాతం పరిపూర్ణంగా అందిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ పదోన్నతులు అందుకుంటూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు. ఇప్పుడు ఆయన సేవలకు మంచి గుర్తింపు లభించింది. డీసీహెచ్ఎస్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రవిబాబు నాయక్‌కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎక్స్‌లెన్సీ అవార్డు వరించింది. కరోనా సమయంలో ఆయన ఇంచార్జిగా వ్యవహరిస్తూ రోగులకు నాణ్యమైన వైద్యం అందించి అందరి మన్ననలు అందుకున్నారు. తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన వైద్యులకు ప్రతీ ఒక్కరూ రుణపడి ఉంటారు...



వివిధ రంగాల్లో రాణిస్తూ ప్రజాసేవ చేస్తూ పేదవారి అభ్యున్నతికి పాటుపడుతున్న వారికి ప్రతి ఏటా ఇచ్చే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్స లెన్సీ అవార్డు భద్రాద్రి జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ గుగులోతు రవిబాబుకి గురువారం రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, దైవజ్ఞ శర్మ, తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు. మారుమూల ప్రాంతాలైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఖమ్మం. వరంగల్, ఖమ్మం కి వైద్య సేవలు కోసం వెళ్లే పరిస్థితి నుండి స్థానికంగానే జిల్లా లోనే అన్ని రకాల స్పెషాలిటీ సేవలు, 24 గంటలు ఎమర్జెన్సీ సేవలు, మెటర్నరీ సేవలు , కంటి ఆపరేషన్స్, ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ లాంటి అత్యాధునిక సేవలు, జిల్లా నలదిక్కుల డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర రవిబాబు పోషించారు. 2018 లో సర్వీస్ లో జాయిన్ అయ్యి ఎన్నో క్లిష్టమైన ఆపరేషన్లు చేసి అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ,ప్రస్తుత ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , టి వి వి పి కమిషనర్ అజయ్ కుమార్ ల ప్రశంసలు పొందారు . గత ఆరు సంవత్సరాలుగా ప్రతి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యుడిగా , ఉత్తమ అధికారిగా ప్రశంసా పురస్కారం అందుకున్నారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణం లో ఫస్ట్ వేవ్ మరియు సెకండ్ వేవ్ లో సైతం ముందుండి జిల్లా యంత్రాంగాన్ని నడిపి, వేల ప్రాణాలు కాపాడి జిల్లా ప్రజల మన్ననలు పొందారు. రాష్ట్రస్థాయిలో ప్రతిష్టాత్మమైన ఈ అవార్డును అందుకున్నందుకు జిల్లా ప్రముఖులు, జిల్లా వైద్య సిబ్బంది డాక్టర్ రవిబాబుని అభినందించారు.

# వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ కాదు.... ముస్లింలపై కక్ష సాధింపులు బిల్లు

*రుద్రంపూర్, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*
వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని రుద్రంపూర్ ముస్లిం మత పెద్దలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ మజీద్ఏ క్యూబా లో చేతులకు నల్ల రిబ్బన్ పట్టిలు ధరించి ప్రార్థనలు చేశారు. అనంతరం మసీదు నుండి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మసీద్ ప్రెసిడెంట్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై కక్ష



సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందన్నారు. కేంద్ర చర్యలను లౌకికవాదులు ఖండించాలని కోరారు. జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు అబ్దుల్ భాషిద్ మాట్లాడుతూ..... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందన్నారు. కేంద్ర చర్యలను లౌకికవాదులు ఖండించాలని కోరారు. బిల్లును ఉపసంహరించుకోకపోతే ముస్లింలంతా ఉద్యమిస్తారని తెలిపారు.... ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ....దేశవ్యాప్తంగా ము స్లిం మైనార్టీల ఆస్తులకు రక్షణగా ప్రత్యేక వక్ఫ్ చట్టాన్ని రాజ్యాంగం అ మలు చేసిందని, మోదీ ప్రభుత్వం ము స్లింలను అణగదొకేందుకు ఈ చట్టాలనికి సవరణలు చే యాలని చూస్తున్నదని, దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోను భాయ్, మొహమ్మద్ రఫీ, ఆలం, షమీమ్, మునవర్, అజార్, రహిమత్, ఖాసీం బాబా, షామిమ్ముళ్ళ, ఫహీం, రహీం, అరీఫ్, ఖాసీం, శుక్రు, సోహెల్, అక్రమ్, మదర్ సాబ్, తదితరులు ఉన్నారు

# నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి

**- మంజూరైన ప్రతీ పైసాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నాం**

**- నూతన భవనాల నిర్వహణను అధికారులు పర్యవేక్షించాలి**

**- రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే**

*కొత్తగూడెం, ఏప్రిల్ 18 – ప్రభాతవార్త:*
నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మోలిక వసతుల కల్పనకు, వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతిపైసా దుర్వినియోగం కాకుండా నిత్యం పర్యవేక్షింస్తూ ప్రజలకోసం వెచ్చిస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో రూ.16లక్షల నిధులతో నిర్మించిన షబ్ సెంటర్ భవనానికి, చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనిలో రూ.20లక్షల వ్యయంతో, వెంకటేశ్వర కాలనీలో రూ.20లక్షల వ్యయంతో, విద్యానగర్ కాలనీలో రూ.16లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను శుక్రవారం కూనంనేని ప్రారంభించి ప్రజా సేవకు అంకితం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలో ఐటిడిఏ నిధులతో నాలుగు వ్హావనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేశామన్నారు. ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తుసుకున్నామన్నారు. ఎమ్మెల్యే నిధులతో నియోజకవర్గంలో 14 సంఘాల భవనాలు, 7 బస్సు సెల్టర్లు, విద్యుత్ స్తంబాలు, ప్రభుత్వ భవనాలు, విద్యాలయాల అభివృద్ధి, రహదార్లు, డ్రైన్లు నిర్మించనున్నామని, వీటికోసం రూ.10కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో వీటికి మంజూరు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టాన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, సమస్యలు లేని నియోజకవర్గాన్ని నిర్మించడమే లక్ష్యం నిరంతరం శ్రమిస్తున్నాని తెలిపారు.



కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, తహశీల్దార్లు కెవిఆర్కె ప్రసాద్, కృష్ణ, ఎంపిడివోలు హోంకుబాబు, శుభాషిణి, ఐటిడిఏ అధికారులు శ్రీకాంత్, మధుకర్, శాఖల అధికారులు శివాలాల్, శివకృష్ణ, వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్, పొలమూరి శ్రీనివాస్, నూనావత్ గోవిందు, లింగయ్య, అజయ్, యాంర్డ మహేష్, నగేష్, పూనెం శ్రీను, గౌస్, నాని, వెంకటేష్, హరీష్, రమణ, జక్రయ్య, వీరయ్య, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, కొల్లి నాగేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వర్లు, పూర్ణ, పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## వక్ఫ్ సవరణ చట్టం రాష్ట్రంలో అమలు చేయవద్దు

*కొత్తగూడెం, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:*



అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం అధ్యక్షతన పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. కొత్తగూడెం జామియ మసీద్ లో జరిగిన పోస్ట్ కార్డ్ ఉద్యమ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ చైర్మన్ యం.ఏ.రజాక్ కార్యక్రమన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025 భారత రాజ్యాంగానికి విరుద్ధంగా సవరించిందని, ఈ రాజ్యాంగ వ్యతిరేకమైన చట్టం ను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేయవద్దు అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు పోస్టు కార్డులు రాసి తమా అవేదనను వ్యక్తం చేశారు. జమ్మా నమాజ్ అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ఏ.యస్.జే. చైర్మన్ యం.ఏ.రజాక్, జిల్లా అధ్యక్షుడు, షేక్ అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్ పాషా, మహమ్మద్ హుస్సేన్ ఖాన్, జామియ మసీద్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్, అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా, మహబూబ్ ఖాద్రీ, మహమ్మద్ ఇస్మాయిల్ రైల్వే, మ. మహమ్మద్ నీసార్, మహమ్మద్ షఫీ, షేక్ నయీమ్, మహమ్మద్ ఉస్మాన్, మహమ్మద్ అక్తర్ పాషా, మోయిన్, యం.ఏ. రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో పని చేయాలి

**- కారుణ్య నియామక పత్రం అందజేసిన జిఎం (పర్సనల్) కవితా నాయుడు**

*కొత్తగూడెం, ఏప్రిల్ 18 – ప్రభాతవార్త:*



సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ గారి ఛాంబర్ నందు కార్పొరేట్ ఏరియా లోని ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ నందు పని చేస్తూ మెడికల్ ఇన్వ్యాలిడేట్ అయిన కార్మికుని కుమారుని కి కారుణ్య నియామకం కోసం జిఎం (పర్సనల్) ఐఆర్, పిఎం వెల్ఫేర్ కవితా నాయుడు ఉద్యోగ నియామక ఉత్తర్వును అందజేశారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ సి ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకములో భాగముగా శువ్రకారం సిహెచ్.పృధ్వీ రాజ్ కు నియామక పత్రం అందచేశామని తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. విధ్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్ మాట్లాడుతూ.... కారుణ్య నియామకములో భాగముగా సింగరేణి సంస్థ లో ఉద్యోగం పొందినందుకు సింగరేణి సి ఎండి ఎన్.బలరామ్, డైరక్టర్ (పా) కే.వెంకటేశ్వర్లుకు, ఉత్తర్వులు అందచేసిన జిఎం (పర్సనల్) ఐఆర్, పిఎం వెల్ఫేర్ కవితా నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రములో ఏజిఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటిసయూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, సీనియర్ ఆసిస్టంట్ శ్యామ్ కిరణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం నుంచి ఆర్థిక తోడ్పాటు హర్షణీయం

- సీఎంఆర్ఎఫ్ మంజూరీపై ప్రభుత్వం పునః సమీక్షించాలి
- ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి కార్పోరేటన స్థాయి వైద్యం అందించాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- 256 మందికి లబ్దిదారులకు రూ.1.56 కోట్ల విలువ చేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం, ఏప్రిల్ 18 – ప్రభాతవార్త:**

అత్యవసర పరిస్థితిలో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యంచేయించుకొని ఆర్థికంగా నష్టపోయిన పేదలకు అదేవిదంగా ఆడబిడ్డలకు పెళ్లిళ్ల చేసి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందించడం హర్షణీయమని, పేద కుటుంబాలకు ఈ పథకాలు భరోసా కల్పిస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 170 మంది లబ్దిదారులకు చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 69.50లక్షల విలువ చేసే చుక్కులను అదేవిదంగా 86 మంది కల్యాణ లక్ష్మీ షాదిముబారక్ పథకంలో మంజూరైన రూ.86.86లక్షల విలువైన చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం మంజూరు మరింత వేగవంతం చేయాలనీ, రూ.60వేల సీలింగ్ విధానాన్ని రద్దు చేసి పూర్తి ఖర్చులను లబ్దిదారులకు అందించాలన్నారు. ఆడబిడ్డలకు వివాహం చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదకుటుంబాలని కల్యాణ లక్ష్మిషాదిముబారక్ పథకం ఆసరాగా నిలుస్తోందని, ఈ పథకం అమలులో సాంకేతిక లోపాలను సరిచేసి ధరఖాస్తుదారులందరికి అందించాలని, ఎన్నికల హామీని పూర్తి స్థాయిలో అమలు చేసి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం నుంచి అర్ధక సాయంపొందిన లబ్దిదారులకు



శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, కొత్తగూడెం డిప్యూటీ తహసీల్దార్ అంజద్, మున్సిపల్ కమిషనర్ సుజాత, పిఏ సురేష్, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, వంగ వెంకట్, జి.వీరస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, జక్కుల రాములు, ఎస్ కె ఫహీమ్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మునిగడప పద్మ, రమణమూర్తి, లగడపాటి రమేష్, మిర్యాల రాము, రాంబాబు, ఖయూమ్, శ్రావణ్, అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

# యేసుప్రభువు చూపిన మార్గంలోనే జీవించాలి

- కొత్తగూడెం సి.ఎస్.ఐ సెయింట్ ఆంధ్రూస్ చర్చ్ పాస్టేట్ చైర్మన్ భీమాల అభిజిత్..
- క్షమాగుణంతో జీవించాలి..రేపు యేసు పునరుద్ధరణ రోజు" ఈస్టర్"గా పండుగ వేడుకలు..

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 18 – ప్రభాతవార్త:**

లోకరక్షకుడైన యేసు ప్రభువు చూపిన మార్గంలోనే జీవించాలని..ఆయన చూపిన మాదిరిగానే పొరుగువారిపై ప్రేమానురాగాలను ప్రదర్శించాలని కొత్తగూడెం సి.ఎస్.ఐ సెయింట్ ఆంధ్రూస్ చర్చ్ పాస్టేట్ చైర్మన్ భీమాల అభిజిత్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సి.ఎస్.ఐ చర్చ్ లో గుడ్ ఫ్రైడే ( శుభ శుక్రవారం) ప్రత్యేక ఆరాధనలను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపవాస దీక్షలను ముగిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు నిర్వహించగా ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏసుప్రభువు మానవాళి పాప పరిహారార్థం ఎన్నో త్యాగాలు, అవమానాలను భరించారని గుర్తు చేశారు. ప్రజలందరినీ రక్షించడంకోసం ఏసుప్రభు శిలువపై తన ప్రాణాలను విడిచారని తెలిపారు.ఆ సిలువ వేస్తున్న క్రమంలో యేసు ప్రభువు పలికిన ఏడు మాటలను స్మరించుకొని వాటి విశేషాలను భక్తులకు వినిపించారు. ఈ ఎడవేడిమికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా త్రాగునీరును, మజ్జిగను ఉచితంగా అందజేశారు. అదేవిధంగా క్రీస్తు సిలువ వేయబడి పునరుద్దాన జరిగిన సంఘటన ఆధారంగా ఈస్టర్ పర్వదినాన్ని ఆదివారం తెల్లవారుజామున ప్రార్ధనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సి.ఎస్.ఐ సహాయగురువులు రెవ అర్పితా అభిజిత్,రెవ జె.సుందర్ రావు,రెవ యేసేపు,ఫాస్టేట్ కమిటీ సెక్రటరీ జి.వినయ్, ట్రెజరర్ శేఖర్ అనిల్, కమిటీ సభ్యులు, స్త్రీల మైత్రి, సండే స్కూల్, యూత్ సభ్యులు, క్రైస్తవ భక్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఏసుప్రభువు సిలువ వేయబడే ముందు యేరుషలేం వీధుల్లో సంచరించిన మాదిరిగానే కొత్తగూడెం ఆర్.సి.ఎమ్ చర్చ్ ఫాదర్ జయ



ఆనంద్ ఆధ్వర్యంలో విద్యానగర్ కాలనీ పంచాయతీ కార్యాలయం నుంచి ఆర్సీఎం చర్చి వరకు సిలువ యాత్రను శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు ప్రభువు సిలువపై మరణించిన ఇతివృత్తాంతములు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.యం చర్చి ఫాదర్ జయరాజు, కమిటీ సభ్యులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### - పలు చర్చిల్లో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు

గుడ్ ఫ్రైడే సందర్భంగా కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి ప్రాంతాల్లో ఉన్న వివిధ చర్చల్లో పలు చర్చిల్లో శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనలు క్రైస్తవ నిర్వహించారు. ముఖ్యంగా న్యూ లైఫ్ చర్చిలో బ్రదర్ సందీప్, బెతస్త ప్రార్థన మందిరంలో పాస్టర్ విజయ శరత్, సీయోను ప్రార్థన మందిరంలో పాస్టర్ విజయ్ కుమార్, రామవరం సి.ఎస్.ఐ సెయింట్ ఆన్స్ చర్చ్, రుద్రంపూర్ సి.ఎస్.ఐ సెయింట్ థామస్ చర్చ్, తదితరుల చర్చ్ లలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మద్దెల శివకుమార్,ప్రియాంక,విజయ్ కుమార్,అజయ్,మనోహర్,రిచి, లైసి, జున్ను, తదితరులు తొలిసారి కొత్తగూడెం ఐక్య క్రైస్తవ కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశం మైదానంలో "ఈస్టర్ కంటాట నాటికకు"భారీ ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.

# నూతన పంచాయతీ కార్యాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చుంచుపల్లి, ఏప్రిల్ 18 – ప్రభాతవార్త:**

మండలంలోని రామాంజనేయకాలనీ, వెంకటేశ్వరకాలనీల్లో నూతన పంచాయతీ కార్యాలయాలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్పాషా, డీఎంహెచ్వో భాస్కర్ నాయక్, తహసీల్దార్, ఏఈ శివలాల్, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ శ్రీకాంత్, ఆ ప్రాంత సీపీఐ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.






# పాల్వంచలో కోరా హాస్పటల్లో డయాగ్నస్టిక్ సెంటర్

- ప్రారంభించిన కొత్వాల

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 18 – ప్రభాతవార్త:**



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని నటరాజ్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మెట్రో పోలీస్ డయాగ్నస్టిక్స్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర మార్కెట్ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మచ్చ కోరాశ్రీ, డయాగ్నస్టిక్స్ నిర్వాహకులు గోర్ల కృష్ణ, మచ్చ నాగార్జున, కోటయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము,బండి అంబేద్కర్,పులి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్ నాసిరకం పనివల్లే పిల్లర్ కూలింది

-మాస్లైన్ మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ

**ములకలపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

మండలంలోని సీతారామ ప్రాజెక్ట్ కాలువ పిల్లర్ కూలిపోవడానికి గుత్తేదారుల నాసిరకం పనితో పాటు అధికారుల నిర్లక్ష్యమే కారణమని సిపిఐ ఎంఎల్ మాస్లైన్ మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కాలువలో కూలిన పిల్లర్ను సందర్శించి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు పటిష్టంగా ఉండాల్సిన ప్రాజెక్ట్ అధికారుల నిర్లక్ష్యం, ముందుచూపు లేకుండా నిర్మాణం చేపట్టడం వల్ల ఈ దుస్తితి వచ్చిందని అన్నారు. నేలను సమగ్రంగా పరిశీలించి పరీక్ష చేసి దానికి అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటించి పిల్లర్ నిర్మించి ఉంటే ఈ పరిస్థితి ఏర్పడదన్నారు. కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడం కొరకు నాసిరకమైన మెటీరియల్తో నిర్మించడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దెబ్బతిన్న కాలువ మరమ్మత్తులు చేసి సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, వేగంగా నిర్మాణం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.



# నిర్వహణ పర్యవేక్షణ పారదర్శకతల ప్రతిరూపంగా.. ఇందిరా డెయిరీ

- అదనపు కలెక్టర్ స్థాయి అధికారి నేతృత్వంలోనే డెయిరీ పర్యవేక్షణ
- గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలి
- చెరువులు, పర్యాటక అభివృద్ధి పనులకు తక్షణమే టెండర్లు
- అధికారుల సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**మధిర ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

మధిర నియోజకవర్గం లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా డైరీ పథకానికి సంబంధించి గేదెల కొనుగోలు ప్రక్రియ అదనపు కలెక్టర్ స్థాయి అధికారి నేతృత్వంలో పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. శుక్రవారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధిర నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై సంబంధిత అధికారుల తో వేరువేరుగా విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా డైరీ కో ఆపరేటివ్ సొసైటీ మధిర నియోజకవర్గానికి ప్రతిష్టాత్మకమైనది అన్నారు. ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని అన్నారు. ఇందిరా కోఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని సూచించారు. కొనుగోలు వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారి తో పాటు డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు వ్యవహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారులదే బాధ్యత అని స్పష్టం చేశారు. 20 వేల మంది లబ్ధిదారులు, 40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, దానికోసం అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు. పాల వ్యాపారంలో లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు ముల్కనూరు, విజయ వంటి డెయిరీ ల సందర్శనకు దశలవారీగా తీసుకువెళ్లాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. డెయిరీ నిర్వహణకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాలయం, సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. సలహాదారును వెంటనే నియమించాలని కోరారు. డెయిరీ కమిటీ సభ్యులు కనీసంగా వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఇళ్లల్లో గేదెల సంరక్షణకు షెడ్ల నిర్మాణం, పచ్చి, ఎండు గడ్డి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్ల పైన సమీక్షించారు. గేదెలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు పశు వైద్య అంబులెన్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు.

**- చెరువులు పర్యాటక అభివృద్ధికి వెంటనే టెండర్లు పిలవండి**

మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు గా అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల, పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ చెరువుల పరిధిలో టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్ కు సంబంధించిన డిజైన్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. వీటితోపాటు మాటూరు, బయ్యారం, కలకోట, చిరుమర్రి, ముత్తారం, చింతకాని చెరువులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. సమావేశంలో డి ఆర్ డి ఓ సన్యాసయ్య, సెర్ప్ డైరెక్టర్ రజిత డి ఆర్ డి ఓ సన్యాసయ్య డిపిఎం శ్రీనివాస్, నియోజకవర్గ ఏపీఎం లు లక్ష్మణరావు, సురేందర్, కల్పన, శ్రీనివాస్, హరి నారాయణ, శ్రీనివాస్, నాబార్డ్ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు శిల్ప దేశ్, నీటిపారుదల శాఖ అధికారులు సీఈ రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# మధిరలో నేడు మెగా వైద్య శిబిరం



**మధిర ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

మధిర పట్టణంలోని టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం హైదరాబాద్ కు చెందిన గ్రేస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అమ్మ ఫౌండేషన్ సౌజన్యంతో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ హెల్త్ క్యాంపులో గుండె వ్యాధులకు సంబంధించి షుగర్ వ్యాధికి సంబంధించిన అన్ని టెస్టులు ఉచితంగా చేసి మందులు అందించనున్నారు. ఈ హెల్త్ క్యాంపు ను అమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ మల్లు నందిని విక్రమార్క ప్రారంభిస్తారు. ఈ వైద్య శిబిరాన్ని మధిర తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షుడు మిర్యాల రమణ, మొండితోక సుధాకర్, అద్దంకి రవి, తుమాటి నవీన్ రెడ్డి, చక్రి తదితరులు కోరారు.

# ఏసుక్రీస్తు మరణం ప్రజలకు రక్షణ మార్గం

- క్రైస్తవులు ఉదయం నుంచి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు...
- సిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానించుకున్న వైనం..
- ఏసుక్రీస్తు వేషధారణలో సిలువ మోసిన క్రైస్తవులు...

**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 18 :**

ఏసుక్రీస్తు మరణించడం వల్ల ప్రజలకు రక్షణ మార్గం ఏర్పడిందని చింతకాని, నాగులవంచ విచారణ గురువులు తెలిపారు మండలంలోని పవిత్ర శుభ శుక్రవారం వేడుకలను క్రైస్తవులు ఆయా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు చింతకాని విచారణ గురువులు ఫాదర్ ఆధ్వర్యంలో చింతకాని నుంచి నరసింహాపురం వరకు సిలువ మార్గం నిర్వహించారు ఏసుక్రీస్తు పొందిన సిలువ శ్రమను స్మరణకు తెచ్చుకున్నారు ఆర్.సి.యం చర్చిల తో పాటు అనేక సంఘాల చర్చిలలో ఈ గుడ్ ఫ్రైడే వేడుకలను వైభవంగా ఏసుక్రీస్తు వేషధారణలో సిలువ మోస్తూ ఆయన ఒక విశిష్టతను తెలియజేశారు 40 రోజులుఉపవాస దీక్షలో ఉన్న క్రైస్తవులు గుడ్ ఫ్రైడే



సందర్భంగా దీక్షను పూర్తి చేశారు ఈ సందర్భంలో ఏసుక్రీస్తు ను ఆరాధిస్తూ పాటలతో ప్రదర్శనగా బహిరంగ సిలువ మార్గం నిర్వహించారు ఏసుక్రీస్తు మరణం వలన పాపులు రక్షింపబడ్డారని ఆయన తెలిపారు లోకమంతా ఏసుక్రీస్తు మార్గంలో నడుస్తూ సమాధానం శాంతి జీవించాలని ప్రార్థించారు అంతేకాకుండా ఆయా చర్చిలలో ఉదయం నుంచే మధ్యాహ్నం వరకు ప్రత్యేక ప్రార్థనలతో ఏసుక్రీస్తు ఆనాడు సిలువలో పలికిన ఏడు మాటలును ధ్యానించుకుంటూ ఆయన స్మరణకు తెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల క్రైస్తవులు విశ్వాసులు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

- శిలువ మార్గమును నిర్వహించి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు



**మధిర ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

ఉపవాస దీక్ష ప్రక్రియలో భాగంగా పవిత్ర శుక్రవారం వేడుకలను మధిర మండలంలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బయ్యారం విచారణ గురువులు ఫాదర్ ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో మడుపల్లి ఆర్సీఎం చర్చి నుండి బయ్యారం చర్చి వరకు సిలువ మార్గం ను నిర్వహించారు. ఏసుక్రీస్తు పొందిన సిలువ శ్రమను, తద్వారా పొందిన పాటులను తెలియజేస్తు సిలువను మోస్తూ, సిలువను ఆరాధిస్తూ, ప్రదర్శనగా బహిరంగ సిలువ మార్గం నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఏసు మరణం ప్రజల పాప విమోచనకు కారణమైన మరణం, కావున ఈ శుక్రవారాన్ని శుభదాయకం అని క్రైస్తవులు నమ్ముతారన్నారు. ప్రజలందరూ ఏసుక్రీస్తు మార్గంలో నడుస్తూ, సాటి వారి పట్ల ప్రేమ, గౌరవంతో ఉండాలని, శాంతి సమాధానంతో ఏసు ప్రేమలో జీవించాలని ప్రార్థించారు. ఈ సిలువ మార్గంలో బయ్యారం విచారణ పరిధిలో గల బయ్యారం, మడుపల్లి, దేశినేనిపాలెం, మహాదేవపురం, ఇల్లూరు, అల్లీనగరం, గోవిందాపురం గ్రామాల దీక్షాపరులు, సంఘస్తులు, సంఘ కాపరులు విశ్వాసులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దండు కదలాలి

- పాతికేళ్ల పండుగను జయప్రద్రం చేయాలి
- కొత్తగూడెం కదం తొక్కాలే... వరంగల్ దద్దరిల్లాలే..
- కొత్తగూడెం మున్సిపల్ తాజా, మాజీ చైర్పర్సన్ సీతాలక్ష్మీ కాపుకృష్ణ దంపతులు

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున గులాబీ దండు కదలాలని, పాతికేళ్ల పండుగకు కదం తొక్కాలని.. గులాబీ సైన్యం కవాతుతో వరంగల్ దద్ధరిల్లాలని కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ అన్నారు. వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు సన్నాహకంగా శుక్రవారం సాయంత్రం కొత్తగూడెం పట్టణంలో రామవరంలోని ప్రధాన రహదారి ప్రక్కన కాపు సీతాలక్ష్మీ, కాపు కృష్ణ సభను విజయవంతం చేయాలని స్వయంగా వారు వాల్ రైటింగ్ రాశారు. ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ... బండెన బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండిలో వస్తావో కొడకో నైజ సర్కరోడా అంటూ పాడుకున్న ఈ తెలంగాణ పల్లెలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం స్వేచ్ఛా వాయువులు పీల్చారని, నేడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నిజాం కాలం నాటి రాచరికపు పాలన సాగిస్తోందని, ప్రశ్నిస్తే కేసులు.. ఇదేంటని అడిగితే దాడులు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలి, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన కేవలం ఏడాది లోనే ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తాము ఏం కోల్పోయామో ప్రజలంతా గ్రహించారని అన్నారు. రజతోత్సవ సభను సక్సెస్ చేయడంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. వీరి వెంట కాజా బాక్ష, మజీద్, పూర్ణ, పెంట్రాజ్, జనిత్, తిరుపతి తదితరులు ఉన్నారు.

# నిత్యం వివాదాలకు నిలయంగా భద్రాచలం గ్రామపంచాయతీ

**-బిల్ కలెక్టర్‌పై జిల్లా కలెక్టర్ వేటు**
**-తీరు మార్చుకోకపోతే**
**మరికొంతమందిపై చర్యలు తప్పవంటూ**
**కలెక్టర్ హెచ్చరిక**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు కాకుండా పక్కదారి పట్టిస్తున్న ఓ బిల్‌కలెక్టర్‌పై జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ శుక్రవారం కొరడా ఝులిపించారు. తక్షణమే విధుల నుంచి తొలగించారు. ఈ ఘటన భద్రాచలం గ్రామపంచాయతీలో చోటుచేసుకోవడంతో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. వివరాలలోకి వెళితే ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు జనవరి 26 నుంచి అమలు ప్రారంభం చేశారు. పైలెట్ గ్రామాల్లోని ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి స్వంత స్థలం ఉంటే వారికి మంజూరు చేసిన విషయం విధితమే. ఇట్టి లబ్ధిదారులకు ముందుగా పంచాయతీ కార్యదర్శి/ వర్క్ ఇన్స్‌పెక్టర్ మార్క్ అవుట్ ఇచ్చిన తరువాత, బెస్మెంట్ స్థాయి వరకు పూర్తి చేసిన అనంతరం, పంచాయతీ కార్యదర్శి/ సిబ్బంది, తన లాగిన్‌లో ఫోటో క్యాప్చర్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. కానీ భద్రాచలం గ్రామపంచాయతీలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పూసా జగదీష్ అనే వ్యక్తి సరైన విచారణ చేయకుండా బెస్‌మెంట్ లెవెల్ లేని లబ్ధిదారులకు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంతో ఆ విషయం ఆధునిక సాంకేతిక విచారణలో బట్టబయలైంది. ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, అందరు అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా ఇలాంటి పొరపాట్లకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

**-ఏదోక ఘటనలో వార్తల్లోకి భద్రాచలం**
**గ్రామపంచాయతీ ఎక్కడం పరిపాటే ..**




ఏదో ఒక ఘటనలో వార్తల్లోకి ఎక్కడం భద్రాచలం గ్రామ పంచాయతీకు పరిపాటేనని పలువురు భద్రాచలం వాసులు పేర్కొంటున్నారు. ఇటీవల ఆ గ్రామపంచాయతీ కార్యాలయానికి సమీపంలోనే ఐదు అంతస్తుల నిర్మాణ భవనం పేకమేడల కూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో గ్రామపంచాయతీ అధికారి తప్పేమి లేనట్లు సామాజిక మాధ్యమాల్లో మూడు సార్లు పంపిన నోటీసులు, నిర్మాణం ఆపివేయాలని ఆదేశించిన వీడియో చక్కర్లు కొట్టాయి. మూడు సార్లు నోటీసులు పంపించారు సరే ... అయినా కానీ ఆ నోటీసులను భవన నిర్మాణ యజమాని లెక్కచేయకుండా నిర్మాణం జరిపినప్పుడు గ్రామపంచాయతీ అధికారి పై అధికారుల దృష్టిలో పెట్టి, ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు తెప్పించుకుని ఎందుకు నిర్మాణాన్ని నిలిపివేయలేకపోయారని, నిలిపి వేసి ఉంటే రెండు నిండు ప్రాణాలు పోయేవి కాదని పలువురు వాపోతున్నారు.

ఇదిలా ఉండగా జరిగిన ఘటనపై అధికారుల పాత్ర ఎంత అన్నది ఉన్నతాధికారుల విచారణ చేయకపోవడంపై పలు అనుమానాలకు సైతం తావిస్తుంది. ఇంత ఘోరం జరిగిన తరువాత కూడా భద్రాచలంలో గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా వెలుస్తున్న బహుళ అంతస్తులను ఆపడంలో ఇప్పటికీ అధికారులు విఫలమవుతున్నారన్నది జగమెరిగిన సత్యం. వీటికి సజీవ సాక్ష్యం పట్టణ మారుమూల ప్రాంతాల్లో కాదు ... పట్టణ నడిబొడ్డులోనే దర్శనమిస్తుంటాయి. అసలైన ఆశ్చర్యం ఏమిటంటే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపం వద్ద ఎత్తులో రాముల వారి దేవాలయానికి పోటీ పడి రెండు బహుళ అంతస్తులు నిర్మిస్తున్నా అధికారులు మాత్రం ప్రేక్షకపాత్ర వహిస్తుండడం పట్ల ప్రజలు నిర్ఘాంతపోతున్నారు.

మరింత విడ్డూరం ఏమిటంటే భద్రాచలం గ్రామపంచాయతీకు ప్రత్యేక అధికారి సాక్షాత్తు ఒక ఐఏఎస్ అధికారి అయిన ఐటిడిఏ పీవో. ఒక్కసారి అయిన ప్రత్యేక అధికారి హోదాలో ఆకస్మికంగా పర్యటించి అసలు భద్రాచలం గ్రామపంచాయతీలో ఏమి జరుగుతుంది అనే అంశంపై తనిఖీ చేసిన దాఖలాలు లేవని పలువురు పట్టణ ప్రముఖులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఇటువంటి అవకతవకలకు అడ్డుకట్ట వేయాలని, తాజాగా అవకతవకలకు పాల్పడిన వ్యక్తిని వెంటనే జిల్లా కలెక్టర్ విధుల నుంచి తొలగించడం అభినందనీయమని పలువురు పట్టణ వాసులు పేర్కొంటున్నారు.

# వానర ప్రేమికులు ఈ దంపతులు

**-విశ్రాంతి సమయంలో ఆహారం అందిస్తున్న ఎమ్మెల్యే దంపతులు**

**సత్తుపల్లి ఏప్రిల్ 18 ప్రభాత వార్త :**



కోతులు బాబోయ్ కోతులు గ్రామంలో లేదా బయట గాని ఎక్కడ చూసినా కోతులు గుంపులు కనపడగానే మనం భయంతో వాటిని గద్దిస్తుంటాం కానీ ఇక్కడ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు వీరి దగ్గరికి కోతులు వచ్చి వారు అందించే ఆహారాన్ని భుజిస్తున్న తీరు చూస్తుంటే ఈ దంపతులకి వానర గుంపుకి ఎప్పటినుంచో అవి నాబావ సంబంధం ఉన్నట్లుగా ప్రేమతో ఆహారాన్ని అందిస్తున్నట్లుంది. వాస్తవంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు ఎన్నికల ముందు నుంచి కూడా దట్టమైన అడవిలో ఉన్న ఈ నీలాద్రీశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న ఈ కోతులు గుంపుకు విశ్రాంతి సమయంలో వారు అప్పటినుంచి నేటి వరకుఈటికి ఆహారంఅందిస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యే దంపతులు ఈ ప్రదేశం వద్దకు రాగానే వారి కార్ల శబ్దాలు విని అప్పటిదాకా కోతులు చెట్ల మీద పుట్ల మీద ఉన్నటువంటి కోతులు అన్ని గుంపులు గుంపులుగా వీరి దగ్గరికి వచ్చేసి వారి తీసుకొచ్చిన ఆహారం అనురాగం ఆప్యాయత తో తీసుకొని భుజిస్తుంటాయి. కోతి కనబడగానే భయమేస్తుంది మీద పడి కరుస్తుందని లేదా చేతులతో గీరుతుందని అలాంటిది గుంపులు గుంపులుగా కోతులు వీరి దగ్గరకి వస్తుంటే వీరికి ఏ విధమైనటువంటి జంకు భయం లేకుండా నిలబడి వాటికి



ఆహారం అందిస్తుంటే పక్కన చూస్తున్న వారు సైతం ఎమ్మెల్యే దంపతులను ఆహా మనుషులు మీద ప్రేమే కాకుండా మూగజీవాల మీద వీరు చూపిస్తున్న దయ ప్రేమ పట్ల ఆశ్చర్య శక్తులయ్యారు. కోతుల్ని ఇళ్లలో ఎప్పటినుంచి పెంచుకునే వారు దగ్గర ఎలా అయితే కలిసిమెలిసి ఉంటాయో అలాగే ఎమ్మెల్యే దంపతులు దగ్గర ఆ కోతులు కలవడిక బట్టి చూస్తుంటే ఆ అభిప్రాయం కలగక తప్పదు.

# భూ భారతి చట్టం, రైతులకు చుట్టం

**-ఏళ్లనాటి భూ సమస్యలకు పరిష్కారం**
**-భూభారతిలో భూమి పై రైతులకు పూర్తి హక్కులు**
**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 18 :**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి రెవెన్యూ చట్టంపై రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు తాము సాగు చేసుకునే భూమిపై పూర్తి హక్కులతో పాటు భద్రత ఇస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.మండల పరిధిలోని ఇ బయ్యారం అడ్డా రోడ్ లో గల జివిఆర్ కల్యాణ మండపంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు ను నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో కలిసి నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకుంటే నిర్దేశించిన సమయంలో స్థానిక తాసిల్దారులు పరిష్కరిస్తారన్నారు. నూతన రెవిన్యూ చట్టం భూములకు సంబంధించి అవినీతిని అరికట్టి రెవెన్యూ శాఖను బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు.చట్టంలో ఎటువంటి లోటుపాట్లు,ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పూర్తి అవగాహన కోసం ప్రత్యేకించి కొన్ని మండలాలను ప్రభుత్వం ముందుగా ఎంపిక చేసిందన్నారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం భూ వివాదాలకు పరిష్కారం చూపుతూ వివాదాలకు తావు లేకుండా రైతుల భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్తఅంశాలను చట్టంలో పొందుపరుస్తూ ప్రవేశపెట్టిందన్నారు. రెవిన్యూ రికార్డుల్లో తప్పుల సవరణలకు ఆస్కారం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయనున్నట్లు చెప్పారు. వారసత్వంగా వచ్చిన భూములకు ముందు సమగ్ర విచారణ చేస్తామన్నారు. గ్రామస్థాయిలోని సమ స్యలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి పరిష్కరించే దిశగా చర్య లు చేపడతామన్నారు. భూ సమస్యల పరిష్కారంలో అప్పీల్ వ్యవస్థ ఉందని తహసీల్దార్ జారీ చేసిన ఆర్డర్ పై ఆర్డీవోకు,ఆర్డీవో జారీ చేసిన ఆర్డర్ పై కలెక్టర్ కు అప్పీలు చేసుకునే వెసులు బాటు తీసుకువచ్చిందని వివరించారు. కొనుగోలు, విదానం, తనఖా,పాలు పంపకాలతో భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డుల్లో మార్పు చేసి పట్టాదారు పాసు పుస్తకాన్ని జారీ చేస్తారని ఈ ప్రక్రియ ఒకేరోజులో పూర్తయ్యే విధంగా చట్టంలో అవకాశం ఉందని తెలిపారు. భూకమతాలకు భూధార్ కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు.పవర్ పాయింట్ ప్రజంటేషన్ తో చట్టంలోని ముఖ్యాంశాలను కలెక్టర్ స్వయంగా సమావేశంలో వివరించారు. మే 1 నుంచి 31 వరకు పరిశీలన చేసిన అనంతరం జూన్ 2నుంచి పట్టాలు ప్రభుత్వం రైతులకు అందజస్తుందని తెలిపారు.భూ సమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ ప్రభుత్వంభూభా భారతిఖి చట్టాన్ని తెచ్చిందని దీని వలన రైతులకు సరైన న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే పాయం అన్నారు.గత ప్రభుత్వం తెచ్చిన ధరణిలో చాలా పొరపాట్లు జరిగి అర్హులైన రైతులు నష్టపోగా పాలకులు వేల ఎకరాల భూమిని కబ్జా చేసి దోచేశారని అన్నారు.ధరణిలో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు.భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు.కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు,ఏడిఏ తాతారావు,తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్ కుమార్,ఎంపీఓ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,ఏపీఓ వీరభద్రస్వామి,పలు శాఖల అధికారులు,రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ పోలీసుల పనితీరును పరిశీలించిన ఏఎస్పీ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ సాయంత్రం సమయంలో ట్రాఫిక్ పోలీసుల పనితీరును ఏఎస్పీ విక్రాంతకుమార్‌సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిగ్నల్‌లైట్ల పనితీరును పరిశీలించారు. ఎంత మంది సిబ్బంది అంబేద్కర్ సెంటర్ వద్ద విధులు నిర్వర్తిస్తున్నారు ..? ఏ ఏ సమయాల్లో ఇక్కడ ఉంటున్నారు ..? అన్న అంశాలను ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వాహనాలు రద్దీగా ఉన్న సమయంలో అంబులెన్స్ రావడంతో హుటాహుటిన



అంబులెన్స్‌కు దారి ఇచ్చారు. ట్రాఫిక్ పోలీసుల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా దుమ్ముగూడెం మండలం చిన్ననల్లబెల్లి గ్రామంలోని ఇళ్ళు మంజూరైన లబ్ధిదారుల గృహ నిర్మాణానికి ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మండల అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక అబ్బులు, మాజీ జడ్పీటీసీ అనే సత్యాలు, మాజీ సర్పంచ్‌లు మట్ట శివాజీ, వర్స చిన్నారావు, నరేంద్ర, వెంకటేష్, శ్రీధర్, శేఖర్, లబ్ధిదారుడు సున్నం రాంబాబు, నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు రక్షణ గోడ భూసేకరణలో ఇక్కట్లు..!

**భూ సేకరణ చట్ట నిబంధనలు పాటించటం లేదంటున్న బాధితులు**

**50 శాతం లబ్ధిదారులతో ఒప్పందం అయిందన్న రెవెన్యూ అధికారులు**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

మున్నేరు రక్షణ గోడ నిర్మాణానికి భూసేకరణ విషయంలో ఇక్కట్లు ఎదురవుతున్నాయి.... వరద గండం నుండి కాపాడేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తోంది... రక్షణ గోడ నిర్మాణ పరిధిలో తమ ఇండ్లు ఇళ్ల స్థలాలు పోగొట్టుకుంటున్న లబ్ధిదారులు కొందరు భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు... గోడ నిర్మాణం పరిధిలో ఇండ్ల స్థలాలు పోగొట్టుకుంటున్నావారికి ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.... అయితే ఆ కేటాయించే స్థలం పోలేపల్లి సమీపంలో ఉండడంతో కొందరు అక్కడ స్థలాలు తీసుకునేందుకు ఇష్టపడడం లేదు.... దీంతో రెవెన్యూ అధికారులకు భూ సేకరణ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి....

ఖమ్మం మున్నేరు వరదలకు ఏటికి ఇరువైపులా ఉన్న గృహాలు ముంపుకు గురై ప్రజలు ప్రతి వర్షాకాల సీజన్లో కంటిమీద కునుకు లేని రాత్రులు గడిపిన విషయం తెలిసిందే. మున్నేటి వరద ముప్పు నుండి ప్రజలను రక్షి ంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇరువైపులా రక్షణ గోడ నిర్మాణం చేసేందుకు 690 కోట్ల రూపాయలు విడుదల చేసి యుద్ధ ప్రాతిపదిక మీద పనులు ప్రారంభించి కొనసాగిస్తున్నారు. అయితే మున్నేటికి ఇరువైపులా రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించిన విషయంలో అనేకమంది ఇండ్లు ఇండ్ల స్థలాలు పోతున్నాయి. దీంతో ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా పోలేపల్లి వద్ద 100 ఎకరాలు ప్రభుత్వ భూమిలో డిటిసిపి లేఅవుట్ వేసి ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు నిర్ణయించింది. అయితే కొంతమంది ప్రత్యామ్నాయంగా అక్కడ ఇండ్ల స్థలం తీసుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేయగా మరి కొంతమంది మాత్రం అక్కడ స్థలం తమకు వద్దని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం తమకు నష్టపరిహారం చెల్లించాలని,



మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ....

**నోటీసు ఇవ్వకుండా భూసేకరణ చేయడం అన్యాయం..!**

ఇదిలా ఉంటే రెవెన్యూ అధికారులు కొంతమందితో ఒప్పందం చేసుకున్న ప్రకారంగా భూసేకరణ జరుపుతుండగా మరి కొంతమంది ఇండ్ల స్థలాలు స్థల యజమానులకు నోటీసు ఇవ్వకుండా వారితో ఒప్పందం జరగకుండానే తీసేసుకునే ప్రయత్నం చేస్తున్నారని కొంతమంది లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. భూ సేకరణకు వచ్చిన అర్బన్ ఆర్ ఐ తో కొందరు లబ్ధిదారులు వాదులు ఆటకు దిగారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఎవరి స్థలమైనా భూమి అయినా తీసుకోవాలంటే ముందుగా నోటీసు ఇవ్వాలని ఆ తర్వాత ఆ భూ యజమాని సంసిద్ధత వ్యక్తం చేస్తేనే భూమిని సేకరించాలని వారు పేర్కొంటున్నారు. కానీ ఇక్కడ ఆ చట్టం నిబంధనలను అధికారులు పాటించటం లేదని వారు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు మంత్రులు స్పందించాలని కూడా వారు కోరుతున్నారు......

**50 శాతం లబ్ధిదారులతో ఒప్పందం పూర్తయింది...అర్బన్ తాసిల్దార్...**

మున్నేరు రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ సాఫీగా సాగుతుందని దాదాపు 50 శాతానికి పైగా ఆ పరిధిలో స్థలాలు కోల్పోతున్న లబ్ధిదారులు ప్రభుత్వం కేటాయించే ప్రత్యామ్నాయ స్థలాలు తీసుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని ఖమ్మం అర్బన్ తాసిల్దార్ రవికుమార్ తెలిపారు . పైగా తాము ల్యాండ్ ఎక్కువ చేయడం లేదని స్థలం కు బదులుగా మరోచోట స్థలం కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అంశంపై ఆయన ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. ఇక్కడ భూమి లేదా ,ఇండ్ల స్థలం కోల్పోయిన వారికి పోలేపల్లి పరిధిలో 100 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, డి టి సి పి లే అవుట్ తో ఇండ్ల స్థలాలు కేటాయిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కరుణగిరి నుంచి పోలేపల్లి సాయిబాబా టెంపుల్ నుంచి వెళ్లే 100 అడుగుల రహదారిలో ఎన్ఎస్పి కాల్వపై వంతెన నిర్మించి పోలేపల్లి సమీపంలో లబ్ధిదారులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించనున్నట్లు తెలిపారు. మద్దులపల్లి మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే ఆ ప్రాంతం మున్నేరు పక్కన బఫర్ జోన్ లో పర్మిషన్లు లభించని స్థితిలో ఉన్న ఆ స్థలాల యజమానులకు చాలా మెరుగైన ప్రాంతంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే లబ్ధిదారులు అక్కడ తీసుకొనేందుకు సంసిద్ధ వ్యక్తం చేశారని, ఒప్పందం చేసుకున్న వారికి సంబంధించిన స్థలాలు మాత్రమే సేకరించుతున్నామని వివరించారు. మల్లెమడుగు ,దానవాయిగూడెం, ఖమ్మం లోని బురాన్ పురం రెవెన్యూ విలేజెస్ తో పాటుగా ఖమ్మం రూరల్ లో మరో మూడు రెవెన్యూ విలేజెస్ పరిధిలో దాదాపు 300 నుంచి 400 మంది వరకు లబ్ధిదారులు ఉన్నారని , వీరందరికీ అక్కడ ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని తాసిల్దార్ తెలిపారు. తాసిల్దారు వివరణ ఈ విధంగా ఉండగా కొంతమంది లబ్ధిదారులు మాత్రం తాము తమ స్థలాలు ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేయనప్పటికీ బలవంతంగా లాక్కునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తమకు సమాచారం ఇవ్వకుండానే తమ స్థలాలు సేకరించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మొత్తం మీద వచ్చే వర్షాకాలం నాటికి వరద ముక్కు నుండి ఖమ్మం ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు భూసేకరణ అంశం ఇబ్బందికరంగా మారకుండా స్థలాలు కోల్పోతున్న వారికి సముచితమైన పద్ధతిలో పరిహారం చెల్లించడం లేక మెరుగైన ప్యాకేజీ ప్రకటించడం చేసి రక్షణ కూడా త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్**



# కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్‌ని కలిసిన ముస్తఫా

**57 వ డివిజన్ కార్పొరేటర్ రఫీదా బేగం పనితీరుకు ప్రశంసలు**

**ఖమ్మం కార్పొరేషన్ , ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

న్యూస్: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ హైదరాబాదులో పర్యటించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ ముస్తఫా మర్యాదపూర్వకంగా కలిశారు. బిఆర్ఎస్ హయంలో ఆ పార్టీకి ఎదురొడ్డి కాంగ్రెస్ కార్పొరేటర్ గా 57 డివిజన్ నుంచి మహమ్మద్ రఫీదా బేగం గెలిచిన విషయం తెలిసిందే. ఎన్నో కేసులకి భయపడకుండా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు తన భార్యను కార్పొరేటర్ గా గెలిపించిన తీరును సైతం ముస్తఫా వివరించారు. 57 డివిజన్ మహమ్మద్ రఫీదా బేగం ను ఈ సందర్భంగా ఆమె ప్రశంసించారు. ప్రజలకు మెరికైనా సేవలు అందించి కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని క్షేత్రస్థాయిలో పార్టీకి పట్టుకొమ్మలే కార్యకర్తలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. కార్పొరేటర్ భర్త ముస్తఫా ను ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అభినందించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్..

**తప్పించుకున్న పలువురు మావోయిస్టులు**

**ఆరు లక్షల రూపాయల నగదు**

**ఆయుధాలు సామాగ్రి స్వాధీనం**

**సుకుమా జిల్లాలో 22 మంది మావోయిస్టులు లొంగుబాటు**

**వీరిపై రూ.40లక్షల రివార్డు**

**చర్ల : ఏప్రెల్ 18, ( ప్రభాతవార్త )**

చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని నారాయణ్ పూర్ జిల్లా లో భారీ ఎన్ కౌంటర్ జరిగినట్లు తెలుస్తుంది. ఈ ఎన్ కౌంటర్ లో పలువురు మావోయిస్టులు తప్పించుకున్నట్లు సమాచారం కొహ్కామెటా పోలీస్ స్టేషన్ పరిధిలోని కసోది కుమురాడి అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోలు తారసపడటంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పు లు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో పెద్ద కేడర్ చెందిన మావోలు మృతిచెంది ఉంటారని భద్రతా బలగాలు బావిస్తున్నాయి. పలువురు గాయపడే అవకాశం ఉందని ఎన్ కౌంటర్ ఘటన ప్రాంతంలో భారీమొత్తంలో ఆయుధాలను మందుగుండి సామాగ్రి ఆరు లక్షల రూపాయల నగదును భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎన్ కౌంటర్ పై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది..



**22 మంది మావోయిస్టుల లొంగుబాటు**

చత్తీస్‌గఢ్ లోని సుకుమా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిపై 40 లక్షల రివార్డు ఉంది. వీరిలో తొమ్మిది మంది మహిళలు 13 మంది పురుషులు ఉన్నారు. సుకుమా పోలీసులు చేపట్టిన నెల్ నార్ పథకం పట్ల ఆకర్షితులై వీరంతా లొంగిపోయారని ఎస్పీ తెలిపారు. వీరికి ప్రభుత్వం తరుపున ఆర్థికసాయం పునరాసం కల్పిస్తామని ఆయన తెలిపారు.

# సింగరేణి బ్లాస్టింగ్‌లతో ఇండ్లు దెబ్బతింటున్నాయి

**-మా గ్రామాల్లో ప్రజలు దుమ్ము దూళితో అనారోగ్యం పాలవుతున్నారు**

**-జిల్లా కలెక్టర్‌కు రాజుపేట, పీకే-I ఏరియా, విఠల్‌రావు నగర్ గ్రామాల ప్రజలు వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంఎన్‌జీ ఓసీలో జరిగే బ్లాస్టింగ్‌ల వల్ల మా గ్రామాల్లో ఇండ్లు పూర్తిగా దెబ్బతుంటున్నాయని, ఇప్పటికే బ్లాస్టింగ్ వల్ల వచ్చే దుమ్ముదూళితో అనేక మంది అనారోగ్యం పాలవుతున్నారని, మంచి నీరు కూడా కాలుష్యం అవుతుందని, ప్రతి రోజు ఏదోయ ఒక సమస్యతో ప్రజలు ఆస్పత్రి పాలవుతున్నారని మా సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట, పీకే-1 ఏరియా విఠల్‌రావు నగర్ గ్రామాల ప్రజలు శుక్రవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రతి రోజు సింగరేణి బ్లాస్టింగ్‌ల వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, మణుగూరు ఓసీ విస్తరణ కోసం భూములు ఇచ్చే రైతుల ఇండ్లు కూడా ఉన్నాయని, మా గ్రామలకు సుమారు 50 మీటర్ల దూరం నుంచే సింగరేణి ఎఫెక్టు జరుగనుందని, మీము ఏలా జీవించాలని, జిల్లా, రాష్ట్ర ఉన్నతాధికారులు మా గ్రామలను పరిశీలించి మమ్ములను



సురక్షిత ప్రాంతాలకు తరలించి అన్ని రకాలుగా అదుకోవాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రాజుపేట, పీకే-1 ఏరియా విఠల్‌రావు నగర్ గ్రామల ప్రజలు, రైతులు పెద్దఎత్తున పసాల్గొన్నారు.

# మునగ చెట్టు సంజీవిలా ఉపయోగకరమైనదే

**- రైతులు మునగ సాగుపై దృష్టి సారించాలి**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్‌న18:**

మునగ చెట్టులో ప్రతీ భాగం మానవుని ఆరోగ్యానికి సంజీవినిలా ఉపయోగకరమైనదని, మునగ ఆకులు, కాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం మండలంలో ఓ బావ భూభారతి రైతు సదస్సులో పాల్గొన్నా అనంతరం కలెక్టర్ జితీష్ వి పటేల్ మండల పరిధిలోని ఇ బయ్యారంలో సాగు చేస్తున్న మునగ తోటను ఆయన మండల అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. మార్కెట్‌లో మునగకు డిమాండ్ ఎక్కువ ఉంటుందన్నారు. ఆరోగ్యపరంగానే కాకుండా, వ్యాపారపరంగానూ మునగ సాగు చేసేవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నదని, ఇటీవలి జరిగిన పరిశోధనలతో ఏకవార్షిక రకాలు అంటే ఆరు నెలల్లోనే కాతకు వచ్చే రకాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సాగులో మెలకువలు పాటిస్తే,మేలైన దిగుబడులు సాధించవచ్చని సూచించారు.ప్రతి రైతు కనీసం ఎకరంలోనైనా మునగ సాగు చేసేలా ఎంపిడివోలు అవగాహన కల్పించాలన్నారు. పోడు భూముల్లో మునగ సాగు చేసే రైతులకు బోర్ల పర్మిషన్ల కోసం అటవీ అధికారులతో మాట్లాడుతానన్నారు.జిల్లాలోని ఆదర్శ రైతులంతా మునగ సాగుపై దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో మునగ సాగు చేపట్టేలా రైతులు ముందుకు రావాలన్నారు. మునగ పంట సాగు చేస్తున్న రైతు వర్మను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ కుమార్,ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్ర స్వామి, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే పాయం



**పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 18:**

రాష్టంలోని ప్రతి పేద ఇంటి ఆడబిడ్డలకు కల్యాణ లక్షిమి ఒక వరం లాంటిదని ప్రజా ప్రభుత్వం కళ్యాణ లక్షిమి చెక్కులను ఎటువంటి ఆలస్యం లేకుండా దళారులకు తావివ్వకుండా వెంటనే అందజేస్తున్నామని నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా మండలానికి చెందిన వికలాంగురాలు కొప్పుల స్వరూప కి కళ్యాణ లక్షిమి చెక్కును ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్,ఎంపీడీవో సునీల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా కార్యదర్శిగా బీర రమేష్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18 ః**

జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా కార్యదర్శిగా బిర రమేష్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా చైర్మెన్ ధూళిపూడి శివప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి రమేష్‌లు తెలిపారు. శుక్రవారం మణుగూరు పట్టణంలో జరిగిన సమావేశంలో మణుగూరు మండల చైర్మన్‌గా బోగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా వాకపల్లి ప్రవీణ్‌బాబులను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు

**- మణుగూరు మండలం లంకమల్లారంలో ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18ః**



రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించిందని, అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం లంకమల్లారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, పనులు జరుగుతున్నాయని అన్నారు. ఇండ్ల నిర్మాణం బేస్‌మెట్ వరకు పూర్తిచేసిన వెంటనే రూ.లక్ష లబ్ధిదారుల ఖాతాల్లో జమఅవుతాయన్నారు. ప్రతిఒక్క లబ్ధిదారుడు ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శివసైదులు, లబ్ధిదారులు గనెబోయిన పార్వతి, పాయం హేమలత, పాయం నర్సమ్మ, పాయం అలివేలు, పోలోజు అశ్విని, దుగ్గం వీరమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మినీ రిజర్వాయర్‌గా తీర్చిదిద్దాలి...

**-పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన దోమలవాగు టేకులచెరువు ఆయకట్టు రైతులు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 18 ః**

జిల్లాకే తలమానికమైన సీతారామా ప్రాజెక్టు ద్వారా బూర్గంపహాడ్ మండలంలోని దోమలవాగు టేకుల చెరువును మినీ రిజర్వాయర్‌గా తీర్చిదిద్దాలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయకట్టు రైతులు శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాకఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలోని దోమలవాగు టేకుల చెరువును మినీ రిజర్వాయర్‌గా తీర్చిదిద్దితే తద్వారా టేకుల చెరువు, లక్ష్మీపురం, సంజీవరెడ్డిపాలెం, బూర్గంపహాడ్, మోరంపల్లి బంజర, అంజనాపురం, నకిరిపేట, గోపాలపురం,పోలవరం,కొమ్ము నకిరిపేట, వేసలగడ్డ గ్రామల పరిధిలోని సుమారు 1405 ఎకరాల వ్యవసాయ భూములకు లబ్ధిచేకూరుతుందని, మండలంలోని రైతు కుటుంబాలు బాగుపడుతాయని రైతులు ఎమ్మెల్యే పాయం దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి రైతులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వెంటనే ఈ విషయాన్ని సీఎం, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి దోమలవాగు వద్ద మినీ రిజర్వాయర్‌గా ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని తెలిపారు.



## మానవతావాదిగా చల్లా సాయికుమార్

- రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

- తల సేమియా పిల్లల కొరకు ప్రత్యేక రక్తదాన శిబిరాలు

- చల్లా సాయికుమార్ సేవలను కొనియాడుతున్న బాధిత కుటుంబీకులు, మండల వాసులు

కామేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన యువకుడు చల్లా సాయికు మార్ ఎలాంటి పరిచయం లేని వ్యక్తులు అయినా ఆపదలో ఉ న్నారని తెలిసిన వెంటనే వారిని తన వంతు ఆదుకుం టున్నాడు. ఒక్క రూపాయి ఆశించకుండా వందలాది మంది కుటుంబాలకు సహాయం చేస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నాడు.అదే విధంగా తలసేమియా పిల్లలకు సమయానికి రక్తం దొరకక చాలా అవస్థలు పడుతున్నా రు అని తెలుసుకొని తనకు తెలిసిన మిత్రులతో ప్రతి ఒక్క గ్రామంలో బ్లడ్ క్యాంపులు నిర్వహిస్తున్నారు.రక్తదానం సామాజిక బాధ్యత అని ప్రతి ఒక్కరికి రక్తదానం మీద అవగాహన కల్పించడం తమ లక్ష్యం అని శుక్రవారం పేర్కొన్నారు.ఖమ్మంలోనే చాలామంది యువత ఉన్నారని సమయానికి రక్తం దొరకక కొన్ని వందల మంది ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని పిలుపుని చ్చారు.సాయికుమార్ సేవలను బాధిత కుటుంబీకులు, గ్రామస్తులు, మండలవాసులు ప్రశంసిస్తు న్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం శ్రీనగర్ కాలనీకి చెందిన జిలకర రమేష్‌కు చెందిన ఇల్లు ఇటీవల వ్చన గాలి దుమ్ము, వర్షానికి కూలిపోగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు బాధిత కుటుంబాన్ని పరామర్శిం, ధైర్యం చెప్పారు. ప్రభుత్వం ద్వారా మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులు ఆదేశించారు. బాధితులను అధైర్య పడవద్దని, అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఏ సమస్య వచ్చిన స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. ఏమైన అత్యవసరమైతే నేరుగా తనను సంప్రదించవచ్చుని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ అనేం సత్యాలు, మాజీ సర్పంచ్‌లు మట్ట శివాజీ, వర్స చిన్నారావు, తదితర నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి..

ఇల్లందు టౌన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మసీదుల్లో ప్రార్థనలు చేసిన అనంతరం ముస్లిం సోదరులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి మసీదుల వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం లు మాట్లాడుతూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనలతో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీల జేఏసీ నాయకులు ముస్లిం కమిటీల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మత పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## శిలువ మార్గం విజయవంతం

- శిలువను మోసిన విచారణ గురువులు

- మ్యారియో కొత్తలింగాల అద్భుత బాలయేసు మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు

కామేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం కొ త్తలింగాల అద్భుత బాల యే సు మందిర ఆధ్వర్యంలో విచారణ గురువులు రెవ.రెం డ్ మ్యారియో నేతృత్వంలో శుక్రవారం నిర్వహించిన జీసస్ బహిరంగ శిలువ మార్గం కార్య క్రమం విజయవంతం అయిం ది.మానవాళి పాప విమోచనకై జీసస్ తన 33వ,సంవత్స రం శిలువపై సజీవ మరణం ను పొందడంను పురస్కరించు కుని అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నీళ్ల పర్యంతం తో 12 స్థావ రాల మీదుగా గ్రామ పురవీధు ల్లో ప్రదర్శన నిర్వహిస్తూ శిలు వ మార్గంను నిర్వహించడం జరిగింది.శిలువను విచారణ గురువులు మ్యారియో మోసా రు.జీసస్ వేషధారణతో మండుటెండలో మోయడం జరిగింది.తొలుత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం శిలువ మార్గంను ఆరంభించడం జరిగింది.శిలు వమార్గంలో క్రైస్తవ సోదరులు విరివిగా ఉపవాసాలతో భాగ స్వాములు కావడం జరిగింది. జీసస్ మానవాలి పాప విమో చనకై సజీవ మరణం పొంది నందున ఆయన సందేశానికి అనుగుణంగా జీవించి పరలోక రాజ్యంను పొందాలని కోరడం జరిగింది.ఉదయం 10 గంటల కు ఆరంభమైన ఈ యాత్ర మధ్యాహ్నం 3 గంటలకు విచార వదనాల మధ్య ముగి యడం జరిగింది.విచారణ గురువులు మ్యారియో జీసస్ పాత్రను పోషించగా భట్టుల పాత్రను క్రైస్తవ సోదరులు పోషించడం జరిగింది.అనంత రం పేదలకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో సంఘ పెద్దలు పగిడిపల్లి ప్రభాకర్, తిప్పారపు సుందర్ రావు, హెచ్చు రాంబా బు, నాగులు,నూకల కుమారి, జములమ్మ,గుండ్ల రమేష్, గుం డ్ల సుధాకర్, హెచ్చు నాగరా జు,పగిడిపల్లి శరత్ కుమార్, కాటయ్య, తిప్పారపు సురేష్, గాజుల పుష్పమ్మ, కనకపూడి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## 139వ మే డే ను జయప్రదం చేయండి: టియుసిఐ

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:




139 వ మేడే ను జయప్రదం చేయాలని, మే డే స్ఫూర్తితో పని గంటల పెంపుకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, లివింగ్ వేతనంకై, కనీస పెన్షన్ 9000 రూపాయల కోసం పోరాడాలని టి యు సి ఐ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి, మెమోరియల్ ట్రస్ట్ భవనంలో, ఆర్ .మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి 8 గంటల పని దినం, హక్కులు సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని అన్నారు. ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే బలమైన కార్మిక, ప్రజా పోరాటాలే మార్గం అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సహాయ కార్యదర్శి నూప భాస్కర్, ఉపాధ్యక్షులు గోపాలరావు కోశాధికారి పాయం వెంకన్న, కమిటీ సభ్యులు మల్లెల వెంకటేశ్వర్లు, వేముల గురునాథం, మల్సూరు జాన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన గుమ్మడి

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కలిశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు ఇవ్వాలని, ఇల్లందు అఖిలపక్ష నేతలు అధికారులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడాలని కోరారు. స్పందించిన మంత్రి త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి మిమ్మల్ని ఆహ్వానిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో గోపగాని శంకర్ రావు, బండారు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

### - ఆసుపాకలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఆసుపాకలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సాయంత్రం 3గంటల నుండి ప్రతీ ఇల్లు తిరిగి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యాబోధన జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు రేషియో ప్రకారం ఉపాధ్యాయులు కూడా ఉన్నారని కావున గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మన ఊర్లో, మన బడిలో మీ పిల్లలను చదివించాలని అనే నినాదంతో ఉండగా అందరూ సహకరిస్తున్నారు. ఇందుకు ఉపాధ్యాయులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జీసస్ బోధనలు శాంతి సందేశాలు

### - గుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువను మోసిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



జీసస్ ఏసుక్రీస్తు మానవాళి కోసం చేసిన త్యాగం శుభ శుక్రవారం గుర్తు చేసుకోవాల్సి న అవసరం చాలా ఉందని , క్రీస్తు జీవితకాలంలో చేసిన ప్రేమ దయ క్షమాభిక్ష లాంటి బోధనలు ప్రపంచంలో సూర్య చంద్రులు ఉన్నంతవరకు శాం తి సందేశాలుగా నిలిచిపోతా యని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. కామేపల్లి మండలం పండితా పురం గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరిగా యి. క్రైస్తవ సోదరులు గ్రామంలో సిలువను మోస్తూ క్రీస్తు ప్రార్థనలతో భారీగా సిలువ మార్గం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ క్రైస్తవులతో పాటు తాను సైతం సిలువను మోసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మానవాళి చేసిన పాపాలకు తాను సిలువ వేయబడ్డాడని, జీసస్ శత్రువుల పట్ల కరుణ, అనాథల కొరకు దయ ప్రేమ, ప్రజల పట్ల త్యాగం లాంటివి మనమందరం స్ఫూర్తిదాయ కంగా, ఆదర్శంగా తీసుకోవాల ని పిలుపునిచ్చారు.లోకంలో అధర్మం పెరిగినప్పుడు కొన్ని కాలాల్లో కొంతమంది మహా పురుషులు జన్మిస్తారని, 2000 సంవత్సరాల క్రితం జీసస్ అవతరించి ఆనాడు జరిగే రాజుల నిరంకుశత్వాన్ని ప్రశ్నించి, వివిధ ప్రాంతాల్లో తిరిగి కుష్టు మూగ గుడ్డి వారిని తన మహిమలతో, తన బోధనలతో బాగు చేయడం జరిగిందని, దీనిని జీర్ణించుకోలే ని నాటి రాజులు తనపై రాజద్రోహ నేరం మోపి సిలువ వేయడం జరిగిందని, శిలువపై రక్త మోదుతున్నప్పటికీ క్షమ దయ తో తనను శిక్షించే వారిని సైతం క్షమించమని యెహోవా ను ప్రార్థించారని బైబిల్ చెపు తుందని తెలిపారు.40 రోజు లుపాటు దీక్షతో ఉన్నవారిని, ఉపవాసం ఉండి సిలువ మార్గం కార్యక్రమం నిర్వహిస్తు న్న వారిని ప్రత్యేకంగా అభినం దించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షు లు పాటిబండ్ల ప్రసాద్, గుండ్ల వెంకన్న,మోదుగు ఆనందరా వు, ఆదూరి వీరమ్మ, పలిమల ఆరోగ్యం, క్రైస్తవ సోదరులు భారీగా పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన యుగంధర్

**దమ్మపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



ఎఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షీ నటరాజన్‌ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. హైదరాబాద్‌లో శుక్రవారం మీనాక్షీ నటరాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన యుగంధర్ పలు అంశాలపై చర్చించారు.

## నేడు ఇందిరమ్మ ఇళ్ళ పురోగతిపై సమీక్ష సమావేశం

**దమ్మపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇళ్ళ పురోగతిపై నేడు అనగా శనివారం మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమోంలో సమీక్ష సమావేశం జరుగుతుందని క్యాంప్ కార్యాలయం నుండి ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1.30కి జరిగే ఈ సమీక్షకు అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు, పిఎస్‌లకు, మండల ప్రత్యేక అధికారులకు జరుగుతుందని కావున ఇందిరమ్మ ఇళ్ళ ఎల్1 ఎలిజిబుల్ లిస్ట్ తీసుకొని రావాలని పేర్కొన్నారు.

## అమ్మసేవాసదనంలో జలగం జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల అమ్మసేవా సదనం అనాథాశ్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు జలగం వెంకటరావు జన్మదిన వేడుకలను జలగం యువసేన బాధ్యులు చిక్కాం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమం వృద్దులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈక్రమంలో చిక్కాం గోపాలకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జలగం కుటుంబ సేవలు అనిర్వచనీయమని అన్నారు. తరం తరం జలగం సేవలు నిరంతరం అని జలగం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మోహన్‌రావు, ఫకీర్, నాయుడు శ్రీను, మూర్తి రాజు, సాత్విక్, భార్గవ్, అశ్వారావుపేట మండల బిజెపి నాయకులు మెట్ట వెంకటేష్, ఎస్‌విటి కొండ, రాయుడు ఆంజనేయులు, పమిడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుక

**దమ్మపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

దమ్మపేట మండల వ్యాప్తంగా గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. దమ్మపేట పట్టణంలోని పలు ప్రార్థనామందిరాలతో పాటు మండలంలోని పట్వారిగూడెం, ముష్టిబండ, మందలపల్లి, అల్లిపల్లి, నాగుపల్లి, జమేదారుబంజర, గండుగులపల్లి, సుధాపల్లి, అంకంపాలెం తదితర గ్రామాలలో చర్చిల్లో ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలు, గీతాలను ఆలపించారు. మతబోధకులు గుడ్‌ఫ్రైడే విశిష్టతను వివరించారు. అదే విధంగా శిలువతో ప్రదర్శనలు చేశారు.




## వేదగణితంలో ప్రతిభ కనబర్చిన సాత్విక్

**అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



అశ్వారావుపేటకు చెందిన సిద్ధాంతపు సాత్విక్ సాయి కుమారాచార్యులు వేదగణితం శిక్షణలో ప్రతిభ కనబర్చడం జరిగింది. వాగ్దేవి కళాపీఠం, విశాఖపట్నం వారు గత 6 మాసాలుగా అంతర్జాతీయంగా అంతర్జాలంలో నిర్వహించిన శిక్షణను సాత్విక్ పొందాడు. శిక్షణ అనంతరం నిర్వహించిన పరీక్షలను వ్రాయగా గురువారం వెలువరించిన ఫలితాలలో సాత్విక్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి అత్యంత ప్రతిభను కనబర్చాడు. దీనికి సంబంధించిన ధృవపత్రాన్ని మెయిల్ ద్వారా వాగ్దేవి కళాపీఠం వారు పంపించారు.

## ఘనంగా జలగం జన్మదిన వేడుకలు

**దమ్మపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



మండల కేంద్రం దమ్మపేటలో మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జలగం అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాపై మాజీ ఎమ్మెల్యే జలగం తనదైన ముద్రవేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని నిర్మించారని ఆ ఫ్యాక్టరీయే నేడు తెలంగాణలో విస్తరిస్తున్న పామాయిల్‌కు దిశానిర్దేశం చేస్తుందని అన్నారు. ఇదే క్రమంలో సత్తుపల్లిలో మెగా ఫుడ్‌పార్క్ నిర్మించిన జలగం విన్నూత్నఅభివృద్ధికి నాందిపలికారన్నారు. కరువు మండలంగా పేరు గాంచిన వేంసూరును ఎన్‌టిఆర్ ఆల్లర్‌నేట్ కాలువ ద్వారా మూడు పంటలకు నీరిచ్చి సస్య శ్యామలం చేశారని, గంగారంలో బెటాలియన్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాసరావు, అత్తులూరి వెంకటరామారావు, దారా యుగంధర్, చీకటి మురళి, శ్రీధర్, బోయిన రామకృష్ణ, కోటగిరి రామకృష్ణ, వెల్లంకి ప్రసన్న, రాజు, నారాణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఇందిర బడిబాట కార్యక్రమం

### - పాల్గొననున్న ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



నేడు అనగా శనివారం అశ్వారావుపేట మండలంలో ఇందిరా బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని మండలంలోని తిరుమల కుంట, మామిళ్ళవారి గూడెం, ఆసుపాక, నారాయణపురం, వడ్డెరంగాపురం, కేశప్పగూడెం, ఊట్లపల్లి, అశ్వారావుపేట పాఠశాలల్లో జరుగు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని క్యాంప్ కార్యాలయ సిబ్బంది కోరారు.

# కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది

**- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్**



**వైరా,ఏప్రిల్18,ప్రభాతవార్త:**

వైరాలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ముస్లీం మైనార్టీలకు వ్యతిరేకంగా నూతనంగా ప్రవేశపెట్టిన వక్స్ బోర్డు చట్టాన్ని ఎత్తివేయాలని నూతనంగా ప్రవేశపెట్టిన వక్స్ బోర్డు చట్టాన్ని ఎత్తివేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు ముస్లీం మైనార్టీలు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు జెండాలతో నిరసన ర్యాలీ చేపట్టారు. నిరసన ర్యాలీలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు ముస్లీం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపిప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని నల్ల చట్టాలతో ప్రజల ఆస్తులను దోచుకుంటుందని విమర్శించారు. ముస్లీం మైనార్టీలకు చెందిన ఆస్తులను దోచుకునేందుకు నూతన చట్టాలను తీసుకొచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాలను రద్దు చేయకపోతే మరింత ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. బిజెపి వ్యతిరేక విధానాల వలన సామాన్యులు మద్యతరగతి ప్రజలు తీవ్రంగానష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బిజెపి వ్యతిరేక విధానాల వలన సామాన్యులు మద్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సి రెడ్డి, ఏదునూరి సీతారాములు, జైపాల్, ఫణితి సైదులు, వీరంశెట్టి సీతారాములు, కట్ల సంతోష్, జాలాది రామకృష్ణ, సిపిఎం జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర బాబు, గోపాలరావు, బిఆర్ఎస్ నాయకులు, మద్దెల రవి, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ముస్లీ మైనార్టీల నాయకులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## గుడ్‌ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న ఫణితి సైదులు

**వైరా,ఏప్రిల్18,ప్రభాతవార్త:**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లికి చెందిన కాంగ్రేస్ నాయకుడు ఫణితి సైదులు గుడ్‌ఫ్రైడే సందర్భంగా సిలువ మార్గం కార్యక్రమంలోపాల్గొని శుక్రవారం సిలువను మోసారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రేడ్2 కమీషనర్‌గా పదోన్నతి పొందిన చింతా వేణు

**వైరా,ఏప్రిల్18,ప్రభాతవార్త:**



వైరా మున్సిపాల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న చింతా వేణు గ్రేడ్2 కమీషనర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా చింతా వేణు మాట్లాడుతూ ఎంతో సంతోషంగా ఉందని ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవలు చేస్తానని తెలిపారు.

## కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు

**- విద్యుత్ సరఫరా నిలుపుదల**

**- ఏఈ ఎన్.శ్రీనివాసులు**

**కామేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం కొత్తలింగాల విద్యుత్ సబ్ స్టేషన్ లో శనివారం మరమ్మతు పనులు నిర్వహిస్తున్నట్లు ఏఈ ఎన్. ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. అట్టి పనుల వలన కొత్తలింగాల, పండితాపురం, గోవింద్రాల, పాతలింగాల, నెమలి పురి, నెమలిపురి తండా,పింజ రమడుగు, బద్దుతండా ఏరి యాలలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు వి ద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్న ట్టు తెలిపారు.విద్యుత్ విని యోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన



**తల్లాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను మండల స్పెషల్ ఆఫీసర్ శివ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబుతో కలిసి దరఖాస్తులు ఎన్ని వచ్చాయి.. ఎన్ని పరిశీలించారు.. తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## తల్లాడలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



**తల్లాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

తల్లాడ ఆర్‌సిఎం చర్చి పరిధిలో గుడ్‌ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఆర్‌సిఎం చర్చి నుండి చర్చి మత గురువు, భక్తులు శిలువ మోసుకుంటూ విషాదంతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మాజీ సర్పంచ్

**- ఎనిమిది మంది లబ్ధిదారులకు 3 లక్షలు చెక్కులు అందజేత**

**కారేపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**



రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంజూరు చేసిన 8 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు శుక్రవారం మాదారం గ్రామంలో మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ అందజేశారు. అనారోగ్య కారణంతో పలు రకాల వైద్యం చేయించుకున్న వై బాధితులు తమకు ఆర్థిక సహాయం కావాలని దరఖాస్తు చేసుకున్న క్రమంలో బాధిత కుటుంబాలకు మాదారం మాజీ సర్పంచ్ చొరవతో మంజూరు అయ్యాయి. ఉపాధి హామీ పనులు చేసుకుంటున్న కూలీల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు చెప్పులు అందజేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎప్పుడు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. తాను సర్పంచిగా పనిచేసిన గత ఐదు సంవత్సరాల కాలంలో ఈ ప్రాంతంలో 200 కుటుంబాలకు కోటి రూపాయల పైగా సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అందజేసినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల వైద్య ఖర్చులకు ప్రభుత్వం అందజేస్తున్న సహాయ సహకారం మరువలేనిది అన్నారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం మంజూరయ్యేలా సహకరించిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిలారి అప్పారావు కాసాని లక్ష్మీనారాయణ కుర్ర శీను పోతన పోయిన రవి బట్టు నరసయ్య కావిటి నాగేశ్వరావు పావురాల శేషబాబు ఏనుగు శివయ్య కోయ సతీష్ దుప్పటి గోవిందు అజ్మీర్ హరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య చొరవతో మంచినీటి బోరుకు మరమ్మతులు

**కామేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం తాళ్లగూడెం పెద్దమ్మతల్లి గుడి వద్ద మంచినీటి హ్యాండ్ బోరుకు మరమ్మత్తు పనులు శుక్రవారం నిర్వహించారు.గత 10 రోజులుగా బోరు పనిచేయ కపోవడంతో భక్తులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీంతో సమస్యను మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మ య్య దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ తో రిపేరు పనులు నిర్వహిం చారు.దీంతో వేసవిలో మంచినీ టి సమస్య ఇక్కడ పరిష్కారం కావడంతో భక్తులు, గ్రామస్తు లు, రైతులు మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్యకు ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు.ఈ కా ర్యక్రమం లో పోట్ల రామయ్య, వేముల సైదులు,నల్లమోతు వెంకటన రసయ్య, పుచ్చకా యల రవి, కమటం నాగేశ్వరా వు పాల్గొన్నారు.

# నైని బొగ్గు గని ప్రారంభించిన సింగరేణి చైర్మన్‌కి అభినందనలు

## - కార్మికులకు ఐడెంటీ కార్డులు ఇవ్వాలి: బీఎంఎస్

కొత్తగూడెం, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శుక్రవారం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాంను బీఎంఎస్ నాయకులు, జేబీసీసీఐ మెంబర్ పి. మాధవ నాయక్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు, కార్యదర్శి జీవీ కృష్ణారెడ్డి, ఉట్ల గణేష్, శ్యామ్ లాల్ తదితరులు అభినందనలు తెలియజేస్తూ పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... ఒడిశాలో నైని బొగ్గు గని ప్రారంభం కావడం వల్ల సింగరేణికి వచ్చే 34 సంవత్సరాల బలమైన భవిష్యత్తు ఏర్పడిందన్నారు. ఈ గనిలో 340 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం దాదాపు 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ఈ గని కేంద్ర ప్రభుత్వం 2015లో కేటాయించినప్పటికీ, గత ఒడిశా ప్రభుత్వ భూమి సేకరణ, పర్యావరణ అనుమతుల్లో ఆలస్యం చేయడం వల్ల ప్రారంభం కావడంలో అడ్డంకులు ఎదురయ్యాయి. ప్రస్తుతం



ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న బీజేపీ ప్రభుత్వం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చొరవతో ఈ గని ప్రారంభమయ్యింది. ముఖ్యంగా సింగరేణి సీఎండీ యన్. బలరాం తన పరిపాలనా నైపుణ్యం, సమన్వయంతో కేంద్రం, రాష్ట్రాల నుండి అవసరమైన అనుమతులు సాధించి, అత్యంత వేగంగా బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించడం చారిత్రాత్మక విషయమని పేర్కొన్నారు. ఇది సింగరేణి చరిత్రలో ఒక కీలక ఘట్టమని కొనియాడారు. అదే విధంగా, సింగరేణిలో పని చేస్తున్న కార్మికులకు అందరికీ ఐడెంటిటీ కార్డులు ఇవ్వాలని, 1992లో రితీదిదితో యాజమాన్యం జేబీసీసీఐతో చేసుకున్న ఎంవోయూ ప్రకారం ప్రస్తుతం కొత్తగా చేరిన వారందరికీ కూడా ఐడీ కార్డులు జారీ చేయాలని ఒక మెమోరాండం ద్వారా సీఎండీకి వినతి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

# మానవత్వం చాటిన పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్

కల్లూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత పోట్రు ప్రవీణ్ మానవత్వం చాటుకున్నారు. యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బీరవల్లి అజయ్ కుమార్ (మున్నా) ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పోట్రు శ్రీను శుక్రవారం 10,000 రూపాయలు అజయ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అజయ్ కుమార్ అకస్మాతిక మృతికి చింతిస్తూ, సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, మనోధైర్యముగా ఉండాలని అన్నారు. పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ కు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరవల్లి మోహన్ రావు, వెంకటి, దోమతోట్టి రామకృష్ణ, వాడపల్లి రాము, కే వెంకటేశ్వర్లు, పోట్రు ప్రవీణ్ యూత్ సభ్యులు జి శివ, కే శ్రీకాంత్, కే సాయి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేతి పంపులు ప్రారంభం

## - ప్రారంభించిన సిడిప కార్యదర్శి ఏనోష్ కుమార్

కల్లూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:



కల్లూరు మండల పరిధిలోని శాంతినగర్, రఘునాథ బంజర, మండాలపాడు గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చేతి పంపులను సిడిప కార్యదర్శి ఏనోష్ కుమార్ వెల్స్ ఫర్ లైఫ్ అధినేత మైకేల్ వైజర్ తో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు సిడిప కార్యదర్శి ఏనోష్ కుమార్ కి తెలియజేయటం జరిగిందని అన్నారు. ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా సుమారు 2 లక్షల పది వేల రూపాయల విలువగల చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను వారు చేసిన సహాయమును బట్టి గ్రామంలో చేతిపంపులను ఏర్పాటు చేయగా గ్రామస్తులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని పూల మాలలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకులు తేలూరి సంజీవరావు, ఇజ్రాయిల్, జీవన్ కుమార్, రాజశేఖర్, సత్యనారాయణ, జైదీప్, మహిళలు పలువురు పాల్గొన్నారు.

# కారేపల్లిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

కారేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

మానవాలిని ఉద్ధరించేందుకు భూమిపై అవతరించి సర్వ మానవాళి కోసం రక్తం చిందించిన మానవతా మూర్తి ఏసుక్రీస్తు అని ఫాదర్ వినయ్అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపం లోని (ఆర్సిఎమ్) రోమన్ క్యాథలిక్ చర్చి పాస్టర్ రెవరెండ్ వినయ్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపల్లి పరిధిలోని పలు గ్రామాల నుంచి క్రైస్తవులు భారీగా తరలివచ్చి ప్రార్థనలు చేశారు. కారేపల్లి విచారణ పరిధిలోని విశ్వాసులు చర్చి మొదలుకొని పెట్రోల్ బంక్ సెంటర్, నిర్మల స్కూల్, సినిమహల్, బస్టాండ్ సెంటర్ మీదుగా ప్రధాన వీధులలో శిలువమార్గం చేస్తూ పాదయాత్రగా వెళ్లారు. సిలువ మార్గం అనంతరం చర్చ్ లో ప్రార్థనలు నిర్వహించారు. ఫాదర్ ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు సంబంధించి క్రైస్తవ సహొదరి, సహొదరులకు దైవ సందేశాన్ని వివరించారు. ఫాదర్ వినయ్ మాట్లాడుతూ క్రైస్తవ విశ్వాసం ప్రకారం సమాజంలో నెలకొన్న చెడును తొలగించడానికి తన జీవితాన్ని యేసు క్రీస్తు త్యాగం చేశాడన్నారు. ఆ త్యాగాలను మననం చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలతో యేసుక్రీస్తుపై విశ్వాసం ప్రకటించేందుకు క్రైస్తవులు



సిద్ధమయ్యారని, క్షమ, కరుణకు ప్రతిరూపంగా నిలిచిన యేసు క్రీస్తు లోకంలో పాపులను పరిశుద్ధులను చేసే క్రమంలో సిలువపై రక్తం చిందించిన దైవ కుమారుడిగా మరణించి కూడా పునరుత్థానుడై లేచిన సంఘటన ప్రపంచ చరిత్రలో మరెక్కడా కనిపించదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపదేషులు కె. ప్రసాద్, వీరభద్రం, బాలు, అనిత, సునీత, సుజాత, నిర్మల సిస్టర్స్, సంగస్తులు, నాగభూషణం, రతయ్య, కుమార్, శ్రీను, ప్రేమ కుమార్, డేవిడ్, రవి, కె. రవి తదితరులు పాల్గొన్నారు.




# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

సత్తుపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో ఏం చేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవం జరిగి 40 రోజులు పూర్తయిన సందర్భంగా ఆలయ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ప్రతిష్ట కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ గ్యాస్ ఆలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఆలయంలో ఉదయం గోవింద నామస్మరణతో యాగశాల ప్రదర్శన ధూప దీప నైవేద్యం సమర్పణ పంచామృత అభిషేకం స్వామివారికి సహస్ర నామార్చన తదితర పూజా కార్యక్రమంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక షామియానా టెంట్లు ఏర్పాటు చేశారు.

# కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్‌ను కలిసిన రజాక్...

## - ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి..

సత్తుపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణంలోని కిష్టారం ఓసి ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ శుక్రవారం కలిశారు . కిష్టారం ఓసి ఉద్యోగుల పలు సమస్యలపై పిఓ తో చర్చించారు. కిష్టారం ఓసి లో మాన్ పవర్ సర్దుబాటు చేయడంతో పాటుగా ముఖ్యంగా టెక్నీషియన్స్ , ఫిట్టర్లు , ఎలక్ట్రిషన్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగుల పలు సమస్యలు మరియు ఓసి లో మోలిక సదుపాయాలు మెరుగుపరచాలని ముఖ్యంగా ఉద్యోగులకు ఏర్పాటుచేసిన క్యాంటీన్ , రెస్ట్ హాల్ లో సదుపాయాలు మెరుగుపరచాలని రజాక్ పీవో ని కోరారు. క్యాంటీన్ లో ఉద్యోగులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని తదితర సమస్యలను పిఓ కి వివరించారు . ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందరలో సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు అని రజాక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతి కుమార్ , నాగ ప్రకాష్ , నాయకులు హేమంత్ , దొంతిమళ్ల శ్రీనివాస్ , అఫ్రోజ్ , నజీర్ , కోటి , మురళి ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ వెల్లడి**

నేలకొండపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్తః



భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ వెల్లడించారు. భూసమస్యల పరిష్కారానికి రైతులు రెవెన్యూ సదస్సులలో ధరఖాస్తు చేసుకోవాలని ఆమె చెప్పారు. శుక్రవారం చెరువుమాధారం, కొత్తకొత్తూరు గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సులను ఆమె తనిఖీ చేసారు. భూసమస్యలకు సంభందించి ధరఖాస్తుల స్వీకరరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిష్టర్‌లు, ధరఖాస్తులకు ఇస్తున్న రసీదు, ఏసమస్యల పై ధరఖాస్తులు వస్తున్నది ఆమె పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి ధరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలను అడిగి ఆమె తెలుసుకున్నారు. భూ భారతి చట్టం పై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రతా భావానికి తావు లేకుండా జవాబుదారీ తనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టంను చేపట్టడం జరిగిందని ఆమె చెప్పారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేదిత భూములు, ఆర్‌వోఆర్ మార్పులు, చేర్పులు సులభతరం అవుతాయని ఆమె చెప్పారు. చెరువుమాధారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూసమస్యలకు =సంభందించి 160, కొత్తకొత్తూరు గ్రామానికి సంభందించి 28 ధరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన ధరఖాస్తులకు అధికారులు రసీదులు అందచేసారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ప్రకారం సదిశివపురం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నుండి రెవెన్యూ సదస్సు నిర్వహించి 46కు పైగా ధరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎన్డీసి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ అధికారి ఎం.రాజేశ్వరి, ఖమ్మం ఆర్‌డివో నర్సింహరావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆరైలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

**- కూసుమంచిలో నిరసన ర్యాలీ, మానవహారం**

కూసుమంచి, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త) :



రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కూసుమంచి మండల ముస్లిం సమాజం శుక్రవారం మండల కేంద్రం కూసుమంచిలో భారీ ప్రదర్శన, మానవహారాన్ని నిర్వహించారు. రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని వక్ఫ్ ముస్లింల హక్కు ఇతరులకు లేదు దీనిపై హక్కు అని వక్ఫ్ అల్లాహ్ ఆస్తి దీని పరిరక్షకులు ముస్లింలేనని నినదిస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ నందు మానవహారాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముస్లిం మైనారిటీ నాయకులు మోలానా తల్హారాషిద్, మహమ్మద్ ఆసీఫ్ పాషా మాట్లాడుతూ రాజ్యాంగపరంగా ముస్లింలకున్న మత స్వేచ్ఛను హరిస్తూ వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయాలనే ఉద్దేశంతో, వక్ఫ్ ఆస్తులపై ముస్లిమేతరుల ఆధిపత్యానికి తెరలేపి ముస్లిం



సమాజాన్ని కించపరిచే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవర్తిస్తుందని ఆరోపించారు. అలాగే తన అనుయాయుల ఆధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులకు చట్టబద్ధత కల్పించాలనే ఒక దురుద్దేశంతో వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకురావడం కేంద్రంలోని ప్రభుత్వానికి తగదని అన్నారు. ముస్లింల మత ఆస్తులైన వక్ఫ్ బోర్డు నందు ముస్లిమేతరులను ఎలా నియమిస్తారని సుప్రీం కోర్ట్ ప్రశ్నించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం లో మార్పు రాలేదని, అప్రజాస్వామిక రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపుమేరకు ఈ చట్టాన్ని వెనక్కు తీసుకునే వరకు దేశవ్యాప్తంగా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు ఇలాగే కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నందు మండల ముస్లిం సోదరులు, ముస్లిం పర్సనల్ లా బోర్డు బాధ్యులు మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ అక్రమ్, మత పెద్దలు అబ్దుల్ రహీం, హాజీ బొజ్జనియా, మీరా సాహెబ్, జహంగీర్ షరీఫ్, డాక్టర్ అబ్దుల్ జబ్బార్, షేక్ అలీ, షేక్ బాబు, షేక్ హుస్సేన్, షేక్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవీరన్న స్వామి చరిత్రకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి

**-శ్రీవీరన్న స్వామి దేవాలయం కమిటి చైర్మన్ చావా కోటయ్య వెల్లడి**

నేలకొండపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్తః



మూటాపురం శ్రీవీరన్న స్వామి చరిత్రకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని శ్రీవీరన్న స్వామి దేవాలయం కమిటి చైర్మన్ చావా కోటయ్య వెల్లడించారు. ఈ నెల 25,26,27 తేదీలలో మూటాపురం గ్రామం నందు గల శ్రీవీరన్న స్వామి జాతర ఉత్సవాలకు సంభందిచిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అలాగే, శ్రీవీరన్న జాతర ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చావా కోటయ్య మాట్లాడుతూ శ్రీవీరన్న స్వామి జాతరను విస్తృతంగా ప్రచారం చేసేందుకు కార్యాచరణను రూపొందించినట్లు ఆయన చెప్పారు. మూడు రోజుల పాటు జరిగే ఈ జాతర సందర్భంగా వివిద పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ జాతరలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవీరన్న స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీవీరన్న స్వామి దేవాలయం కమిటి పెద్దలు, ప్రముఖులు ఏలూరి శ్రీనివాసరావు, రావెళ్ళ కృష్ణారావు, పుల్లయ్య, కృష్ణమూర్తి, చావా కిరణ్‌కుమార్, బాగం మురళీ, బెల్లం వాసు, రామారావు, ఇంటూరి అశోక్, వీరశేఖర్‌రావు, మందుల లక్ష్మయ్య, చావా కృష్ణమూర్తి, చావా హరి, వెంకటేశ్వర్లు, రాజేష్, నంబూరి నారాయణ, పెద్దినేని నాగేశ్వరరావు, చంటి, నామవరపు శివ, చావా ప్రవీణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## వక్స్‌బోర్డు చట్టం సవరణకు వ్యతిరేకంగా ముస్లీమ్ సోదరుల ర్యాలీ

నేలకొండపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్తః




కేంద్ర ప్రభుత్వ వక్స్‌బోర్డు చట్టం సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం నేలకొండపల్లి నందు ముస్లీమ్ సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్ధానిక మసీదు సెంటర్ నుంచి పిఎస్సార్ సెంటర్ మీదుగా మండల తహసీల్దార్ కార్యాలయం వరకు నినాధాలు చేస్తూ ప్రదర్శన జరిపారు. వక్స్‌బోర్డు చట్టం బిల్లు సవరణను వెంటనే రద్దు చేయాలని వారు నినాదాలు చేసారు. ఈ ర్యాలీకి అఖిల పక్ష రాజకీయ పార్టీల నాయకులు తమ మద్దతుతో సంఘీభావంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీమ్ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మహమ్మద్ అసద్, ముస్లీమ్ పెద్దలు, ముస్లీమ్ యువకులు, వివిద రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయములో బుడిగ జంగాల కాలని..

కారేపల్లి ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



పక్క ఇండ్లు లేవు, అంతర్గత రహదారులు లేవు, గుడారాలసుకొని జీవనం కొనసాగిస్తున్న దుస్థితి ఇది మాదారం గ్రామపంచాయతీలో భాగమైన బుడిగ జంగాల కాలనీ దుస్థితి. ప్రభుత్వ సహాయం కై ఎదురు చూస్తున్నట్లు సిపిఎం ఇంటింటి సర్వేలో తమ ఆవేదన తెలిపారని నాయకులు తెలిపారు. బుడిగజంగాలు ఎస్సీ సామాజిక తరగతిలో ఉన్నప్పటికీ ప్రభుత్వము నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు,అభివృద్ధి అందక సమస్యలతో విలవిలాడుతున్నారు. మాదారంలో సుమారు 40 గడప దాకా ఉన్నప్పటికీ రేషన్ కార్డులు,పక్కా ఇండ్లు, అంతర్గత రహదారులు లేక వెనకబడిపోయిందని వర్షం వస్తే బురదమయం అవుతుందని కాలనీవాసులు తెలుపుతున్నారు. గత ప్రస్తుత ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని,అంత అభివృద్ధి ఇంత అభివృద్ధి అని చెబుతున్నప్పటికీ గ్రామాలలో అభివృద్ధి కుంటు పడిందని, ప్రజా సమస్యల తీష్ట వేసేయనీ కూలి పని జీవనాధారంగా బతుకుతున్న ప్రజల బతుకులు ప్రభుత్వాలకు పట్టడం లేదని సిపిఎం ప్రతినిధి బృందం విమర్శించింది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెట్రో, ఫ్యూచర్ సిటీ అంటూ పాలకులు ఏమి చెబుతున్నప్పటికీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని సిపిఎం మండల కార్యదర్శి కె నరేంద్ర పేర్కొన్నారు. ఈ సమస్యలపై ప్రజలను కదిలించి పోరాడుతామని కే నరేంద్ర హెచ్చరిక చేశారు. సర్వే చేసిన వారిలో పార్టీ మండల కమిటీ సభ్యులు జి వెంకన్న సీనియర్ నాయకులు తుమ్మోజి రామ్మూర్తి, పొట్లకాయల రమేష్, భూతం రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# తులం బంగారం ఇప్పట్లో లేనట్టేనేమో ! :కూనంనేని

**- ఉద్యోగుల జీతాలకూ ఇబ్బందే ..**
**- కళ్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

కొత్తగూడెం, ఏప్రిల్ 18 - ప్రభాతవార్త:
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మ్యానిఫెస్టోలో భాగంగా పేదింటి యువతులకు లక్ష నోట పదహారు లతో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్టిలో వుంచుకొని తులం బంగారం ఇప్పట్లో ఇవ్వడం సాధ్య కాకపోవచ్చని కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం క్లబ్ లో కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం కూడా కొంచెం కష్టంగానే వుందని ఇదంత మీరు చూస్తూనే వున్నారని చెప్పారు.



నియోజక వర్గ అభివృద్ధి విషయంలో మాత్రం రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ రాబోతుందని తద్వారా అనేక మందికి ఉన్నత విద్య తో పాటు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. విమానాశ్రయం కూడా రావాలని ప్రయత్నాలు చేస్తున్న కానీ దాని పరిస్థితి డోలాయానంలో వుందన్నారు. రాజీవ్ యువ వికాసం కోసం ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని, అవినీతికి తావు లేకుండా అర్హులకే అందజేసేందుకు కృషి చేస్తానని మాటిచ్చారు. చిత్తశుద్ధి , నిజాయితీతో పని చేస్తు న్న అని నియోజకవర్గ అభివృద్ధి కోసమే అందరి సహకారం తో పని చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిదేవిపల్లి తహసీల్దార్ కే ఆర్ కే వీ.ప్రసాద్, కొత్తగూడెం నాయబ్ తహసీల్దార్ ఆమ్జద్ పాషా, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్ ఐ లు సూర్యనారాయణ, శివ, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ వేధింపులతో యువకుడు ఆత్మహత్య

బోనకల్, ఏప్రిల్ 18: ప్రభాతవార్త




ఎల్ అండ్ టి ఫైనాన్స్ కంపెనీ వేధింపులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఖమ్మం జిల్లా బోనకల్ మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... ఎల్ అండ్ టి కంపెనీ ద్వారా లోను తీసుకున్నామని, తీసుకున్న లోన్‌తో ట్రాక్టర్ కొనుగోలు చేశామని దీనితో రెండు నెలల నుండి నెలవారీ కిస్తీ కడుతూ వస్తున్నామన్నారు. మూడవ నెల కిస్తీ ఆగిపోవడంతో ఫైనాన్స్ కంపెనీ వారు ఇంటికి వచ్చి పదేపదే వేధింపులతో గురి చేశారని ఆ వేధింపులు తాళలేక తమ కుమారుడు సైదా మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యులు బోనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంటనే ఎస్సై మధుబాబు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గోవిందపురం ఎల్ గ్రామం, నిందితుడు పోటు రాధాకృష్ణ ఫైనాన్స్ మొత్తానికి ఈఎంఐ చెల్లించమని భరించలేని వేధింపుల కారణంగా పురుగుమందుల విషం తాగి మరణించాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రైతును నిండా ముంచిన జీనెక్స్ కంపెనీ 'చిట్టిపొట్టి' వరి వంగడం..

*- అందరికంటే ముందే నాటినా చేతికి రాని పంట*
*-120 నుంచి 130 రోజుల్లో రావాల్సిన పంట.. 150 రోజులవుతున్నా కోతకు రాని వైనం.*
*-కంపెనీ ప్రతినిధులను నిలదీస్తే రైతుకు బెదిరింపులు -నేలకొండపల్లిలో విత్తనాలు కొనుగోలు చేసిన రైతు*
*- జీనెక్స్ కంపెనీ వరి విత్తనాలు కల్తీ అని ఆరోపణ- నాగార్జున ఆగ్రోస్ పై చర్యలు తీసుకోవాలని వేడుకోలు..*

కూసుమంచి, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త) :
సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి జిల్లా అయిన ఖమ్మంలోని కూసుమంచి మండల కేంద్రంలో ఓ రైతు జీనెక్స్ కంపెనీ వారి వరి వంగడం చిట్టిపొట్టి కొనుగోలు చేసి నిలువునా మోసపోయానని ఆరోపిస్తున్నాడు. పూర్తి వివరాల్లోకి వెళితే..కూసుమంచి మండల కేంద్రానికి చెందిన రైతు వేముల వెంకన్న తనకున్న మూడు ఎకరాలతో పాటు కౌలు మరో ఏడు ఎకరాలు తీసుకుని మొత్తం పది ఎకరాలలో వరి సాగుచేస్తున్నాడు. తాను నేలకొండపల్లి మండలకేంద్రంలోని నాగార్జున ఆగ్రోస్ వద్ద జీనెక్స్ కంపెనీ వారి వరి విత్తనం చిట్టిపొట్టి కొనుగోలు చేయగా.. నాడు కంపెనీ ప్రతినిధులు, ఆగ్రోస్ యాజమాన్యం ఎకరాకు 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, పంట కూడా 120 నుంచి 130 రోజులలో చేతికొస్తుందని చెప్పగా తాను నమ్మి పది సంచులు కొనుగోలు చేశాడు. విత్తనాలు అందరి కంటే ముందే నాటినా ఇప్పటికీ 150 రోజులు దాటినా ఇంకా 15 రోజులు పంట కోతకు రాకుండా ఆగుతుందని ఆవేదన




నాగార్జున ఆగ్రోస్
నెం. 189
C.H.TTI POTTI 10

వ్యక్తం చేస్తున్నాడు. పట్టించుకోని కంపెనీ ప్రతినిధులు..ఇదే విషయం కంపెనీ ప్రతినిధులకు, ఫీల్డ్ ఆఫీసర్ లకు తెలియపరిస్తే వచ్చి పంటను చూసి పరిశీలించి వెళ్లిపోయారని రైతు వాపోతున్నాడు. వారు వచ్చి వెళ్లికూడా పదిరోజులవుతుందని మరలా ఫోన్ చేస్తే ఏమిచేసుకుంటావో చేసుకో...అంటూ దబాయిస్తున్నారని రైతు ఆవేదన వ్యక్తం చెందుతున్నాడు. ఫీల్డ్ ఆఫీసర్లకు ఫోన్ చేస్తే కంపెనీ వారితోనే మాట్లాడుకోవాలని, తాము ఇప్పుడు ఆ కంపెనీలో పనిచేయడంలేదని తప్పించుకుంటున్నారని రైతు కన్నీరుమున్నీరవుతున్నాడు.ఫోన్ ఎత్తని నాగార్జున ఆగ్రోస్ యాజమాన్యం..తాను విత్తనాలు కొనుగోలు చేసిన నాగార్జు ఆగ్రోస్ యాజమాన్యం నంబర్ కు ఫోన్ చేస్తే కనీసం స్పందించడంలేదని రైతు వేముల వెంకన్న మండల వ్యవసాయాధికారికి గత పదిరోజుల క్రితం ఫోన్ చేస్తే మీటింగ్ లో ఉన్నానని సమాధానం ఇచ్చారని, మరుసటి రోజు ఏవోకు ఫోన్ చేసినా మీటింగ్ లోనే ఉన్నానని సమాధానం చెప్పడంతో రైతు ఎవరికి చెప్పుకోవాలో అయోమయంలో ఉన్నాడు.రూ.2లక్షల 50వేలు పెట్టుబడి..పది ఎకరాలలో వరి సాగుకోసం రెండు లక్షల యాభైవేలు అప్పుతీసుకుని పెట్టుబడి పెట్టానని, పంట చూస్తే 150రోజులు దాటినా కోతకురాలేదని, ఇంకా పదిపదిహేను రోజులు ఆగుతుందని, ఇప్పటికే అకాల వర్షాలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు. పంటకూడా దిగుబడి ఎకరానికి గతంలో వేరే విత్తనాలు 30 క్వింటాళ్లురాగా, ఈ రకం ఇప్పుడు ఎకరానికి 18 క్వింటాళ్లు కూడా రావడం కష్టంగా ఉందని, అధికారులు కల్తీ విత్తనాలు తయారు చేసిన జీనెక్స్ కంపెనీపై, ఈ విత్తనాలు రైతుకు అమ్ముతున్న నాగార్జున ఆగ్రోస్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు. మండల వ్యవసాయాధికారి వివరణ..ఇదే విషయంపై మండల ఏవోను ఫోన్ లో వివరణ కోరగా రైతు స్వయంగా మండలకేంద్రంలోని ఆఫీసుకు వచ్చి విషయం తెలియజేశారని, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడితే వారు 300మంది రైతులకు విత్తనాలు విక్రయించామని, ఎవ్వరినుంచి కంప్లయింట్ రాలేదని తెలిపారన్నారు. తాను స్వయంగా పైరును పరిశీలించి శాస్త్రవేత్తలను విషయం తెలియజేస్తానని, వారు పరిశీలించి లోపం ఎక్కడ జరిగిందో నివేదిక ఇస్తే దానిని బట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అంకమ్మ సాక్షిగా కామ్రేడ్‌లు ఒకటవుతున్నారా..?

### అన్నారుగూడెం రాజకీయాల్లో ఏం జరుగుతోంది..? గ్రామ పంచాయితీ ఎన్నికలే లక్ష్యంగా కొనసాగుతున్నారా..?

తల్లాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త
నాడు మార్క్సిస్ట్ పార్టీలో కయ్యానికి కాలు దువ్విన కామ్రేడ్లు ఒక్కసారిగా అంకమ్మ, మహాలక్ష్మమ్మ దేవతల సాక్షిగా ఒక్కటయ్యారా అంటే అవుననే సమాధానాలు విన వస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా నాయ కులు వ్యూహాత్మకంగా చేతులు కలిపారనే గుసగుసలు కూడా వినవస్తున్నాయి. అన్నారుగూడెంలో మాజీ ఎంపిపి, బీఆర్ఎస్ నాయకుడైన దొడ్డా శ్రీనివాసరావు మినహా కాంగ్రెస్ పార్టీ నుండి కొన్ని గ్రూప్‌లు ఎప్పుడు ఏ సమయంలో ఎవరితో ఉంటారో కాలమే నిర్ణయిస్తుంది. దొడ్డా కృష్ణయ్య మరణానంతరం అన్నారు



గూడెంలో సీపిఎం పార్టీ రెండున్నర దశాబ్దాల వరకు తిరుగులేని శక్తిగా రూపాంతరం చెందింది. ఒక విధంగా పార్టీ ఎంత పటిష్టంగా ఉందో ప్రధాన నాయకుల మధ్య గ్రూపులు కూడా అంతే బలంగా ఉండటంతో తల్లాడకు చెందిన దివంగత చల్లా రంగయ్య, సిపిఎం సీనియర్ నేత తాతా భాస్కరరావు సతీమణి సుమతీబాయిను అన్నారుగూడెం 1, 2 ఎంపిటిసిల నుండి బరిలో నింపి ఎన్నికల్లో గెలవడంతో టిడిపి సహకారంతో చల్లా రంగయ్య ఎంపిపిగా కూడా పనిచేశారు. దశాబ్దం క్రితం గ్రామంలో స్వపక్షంలోనే విపక్షం పటిష్టంగా తయారు కాగా, మండల, జిల్లా కమిటీలు తీవ్రంగా వ్యతిరే కించడం మూడు సంవత్సరాల పాటు మార్క్సిస్ట్ పార్టీలోనే ఉండి, ఉండన్నట్లుగా ఉండి అవకాశం కోసం ఎదురు చేసి, గత ఎంపిటిసిఎన్నికల సమయంలో రాత్రికి టీఆర్ ఎస్‌లో చేరి, ఉదయం బీఫామ్ పొంది ఎంపిపిగా ఎన్నికైన దొడ్డా శ్రీను ఆరు సంవత్సరాల వ్యవధిలో అధికార పార్టీలో అడ్డు లేకుండా మండలానికి ప్రథమ పౌరుడిగా సఫలీకృతులయ్యారని చెప్పడం కంటే కొన్ని సందర్భాల్లో ప్రజా సమస్యలపై అధికారిక కార్యక్రమాల్లో ప్రతిపక్షంగా తన గళాన్ని వినిపించడంలో విజయవంతమయ్యారనే చెప్పవచ్చు. ఒక్క మాటలోచెప్పాలంటేఒకప్పుడు కామ్రేడ్ల పాఠశాలలో చదువుకున్న వారే అధికార పార్టీలో చేరి, నియోజకవర్గ ఎమ్మెల్యేగా, జెట్పి చైర్మన్‌గా ఉండటంతో దొడ్డా వ్యవహారం రుచించలేదనే గుసగుసలు వినవచ్చాయి. దొడ్డా శ్రీను సతీమణి రెండో సారి సర్పంచ్‌గా పోటీచేసినప్పుడు ఆమెను ఓడించడం కోసం కామ్రేడ్లు గ్రామంలోనే ప్రధాన రాజకీయ పార్టీ అయిన కాంగ్రెస్ తో జత కట్టి ఓడించారు. ఆ తరువాత జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి దొడ్డా శ్రీను పోటీ చేయగా ప్రత్యర్థిగా మాజీ కామ్రేడ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు పోటీ చేయగా సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటించి, ఎన్నికల్లో ప్రచారం చేయగా నాలుగు సంవత్సరాల పాటు వీరి మధ్య నివురు గప్పిన నిప్పులా విబేధాలు పొడచూపగా, సిపిఎం మండల కమిటి సభ్యులు పులి వెంకట నర్సయ్య, సిపిఎం కార్యదర్శి సభ్యులకు దొడ్డాకు మధ్య విబేధాలు తారా స్థాయిలో ఉండగా నాలుగు రోజుల క్రితం వచ్చిన అంకమ్మ జాతర వద్ద నాయకులు హాజరై కీలకంగా వ్యవహరించడం, కాంగ్రెస్‌లోని రెండు గ్రూప్‌లనాయకులు హాజరుకావడంతో దొడ్డా శ్రీను వ్యూహాత్మకంగా వారిని తన వైపు తిప్పుకుని తల్లాడ తరువాత జనాభాలో అన్నారుగూడెం పంచాయితీని దక్కించుకుని తన ప్రత్యర్థులకు సవాల్ విసరడం కోసం ముందు ఆలోచనతో ఉన్న దొడ్డా శ్రీను భవిష్యత్తు రాజకీయాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సి ఉంది.